Reg No. 1118

విడిపత్రిక అణ్ణన్నర.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాక్టరి మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129. పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటి వజ్రములు
ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి
నమ్మకమైన నీకు లాభము
అన్నివూళ్లలో పరాబువ్యాపారులవద్ద దొరకును
మోతి R. శ్రీరాములు శెట్టి. M.S. కృష్ణమూర్తి శెట్టి. ప్రపయిటర్లు N. ఆదినారాయణ శెట్టి. N. రంగరాజులు నాయుడు.

ఆంధ్రపత్రిక

316062

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 6-7-1944 No 83

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
రాజమండ్రిలో ఇన్‌స్పెక్టరేటు ఆఫీసు.
రాజమండ్రి, ఆచుట్టుపక్కల వున్న, మా కాంట్రాక్టర్లకు వారి సౌకర్యమునకై మా ఇన్‌స్పెక్టరగు కె. నారాయణస్వామి గారి ఛార్జి క్రింద రాజమండ్రిలో ఫోర్టు గేటువద్ద ది 3-7-1944 నుండి ఒక ఇన్‌స్పెక్టరేటు ఆఫీసు తెరచుచున్నామని తెల్ప సంతసించుచున్నాము.
విశాఖపట్టణము. పి. హెచ్. గుప్త, బ్రాంచి కార్యదర్శి.

ఇటలీలో శీఘ్ర పురోగమనం

శత్రు తిరుగుదాడుల ప్రతిఘటన

ఇటలీ, జూలై 4: మిత్ర యుద్ధకార్యాలయ ప్రకటన యిలా తెలుపుతోంది: ఇటలీలో అన్ని రంగాలలో మిత్ర పురోగమనపు ఉధృతం తగ్గకుండా సాగుచున్నది. ట్రాసిమెనో సరస్సుకు వాయవ్యంగా వెళ్తున్న అష్టమసేనలు సిగ్నానో నూంచే వారోన్నీ, కొర్టోనాలను ఆక్రమించెను. అగ్రదళాలు అరెజ్జోకు 8 మైళ్ల దక్షిణంలో నున్నాయి.

కొండప్రదేశాలలో సెవెరిన్, మెటెలిశాలను మిత్రసేనలు ఆక్రమించెను. కోస్తా ప్రదేశాన ముసోన్ వద్ద శత్రు తిరుగుదాడులు ప్రతిఘటింపబడెను. సేనాకును సమీపానికి మధ్య మన దళాలు కొంత పురోగమించినవి.

రోముకు స్టిమ్సను ఆగమనం

అమెరికా యుద్ధకాంక్షా కార్యదర్శి హెన్రీ స్టిమ్సను గారు మంగళవారం మధ్యాహ్నం రోముకు అరుదెంచారు. రాయిటర్.

కేన్‌కు పశ్చిమంగా కెనడియన్ సేన విజయం

మూడుమైళ్లలో వున్న కార్పికెట్ గ్రామ ఆక్రమణ: సమీప విమానాశ్రయం కోసం టాంకుయుద్ధం

ఓడాన్, ఛెర్బోర్గ్ రంగాలలో మిత్ర పురోగమనం

లండన్, జూలై 4: కేన్‌కు పశ్చిమంగా మూడుమైళ్ల దూరంలోవున్న కార్పికెట్ అనే గ్రామాన్ని కెనడియన్ సేనలు ఈరోజు వశపరుచుకున్నవి. ఈ గ్రామపరిసరాలలో వున్న విమానాశ్రయం కూడా మిత్రసేనలకు ఇంచుమించు స్వాధీనపడినట్లే కార్పికెట్ గ్రామంనుంచి చూస్తే, కెన్‌నగరంలోని చర్చి భవనాల గోపురాగ్రాలు కెనడియన్ సేనలకు కనిపిస్తున్నవి. పిర్మన్ ఫిరంగికాల్పుల తీవ్రత ఫలితంగా, మిత్రసేనలకు కొన్ని ప్రమాదాలు, నష్టాలు సంభవించినవి.

జర్మన్ కవచదళాలు కార్పికెట్ గ్రామానికీ కేన్‌రంగానికీ మధ్యగా సమాయత్తపడినవిగాని ఇప్పటివరకు ఎదురుదాడి జరగలేదు.

లాహే పట్టణంచుట్టూ వున్న మిట్టభూమి సంతటినీ అమెరికను సేనలు ఆక్రమించుకున్నవి. ఈ సేనలు ప్రస్తుతం పట్టణానికి ఒకమైలు, ఆరు ఫర్లాంగుల దూరంలో మాత్రమే వున్నవి. కోస్తాప్రాంతంలో వున్న సెయింట్‌రామీడీలాండిస్, లాబోరీఅనే గ్రామాలు మిత్రసేనలకు వశపడినవి.

ఓడాన్‌నది ఒడ్డునే తూర్పుగా పురోగమిస్తున్న బ్రిటిష్‌సేనలు వెర్సాను అనే గ్రామాన్ని పట్టుకున్నవి. ఇది కార్పికెట్‌కు దక్షిణంగా వున్నది.

ఛెర్బోర్గ్ పశ్చిమకోస్తాలో అమెరికనుసేనల యుద్ధరంగం ఇప్పుడు 25 మైళ్ల వరకు విస్తరించింది. కారెంటానుకు దక్షిణంగా అమెరికనుసేనలు కూడా కొత్త ముట్టడిని ప్రారంభించి 15,00 గజాలవరకు పురోగమించినవి. డెన్నివిల్లే అనే గ్రామం మిత్రవశమైనది. జర్మనులు తిరిగి వశపరుచుకున్న సెయింట్ జోర్స్‌ను మళ్లీ అమెరికనుసేనలు స్వాధీనపరుచుకున్నవి.

ఛెర్బోర్గ్ పరిసరంలో మిత్రసేనలకు చిక్కిన నాజీ జనరల్ వాన్‌స్లీబెన్

రెక్కల బాంబులు: ఫ్రాంకో సహాయం

కామన్స్ సభలో ప్రశ్నలు

లండన్, జూలై 4: జనరల్ ఫ్రాంకో ఏర్పాటు చేసిన వసతుల మూలంగా, జర్మనులు రెక్కల బాంబులను తయారుచేసిన మాట వాస్తవమేనా? అని అడుగగా, "అటువంటి సంగతి నాకేమీ తెలియదు" అని ఈడెన్ నేడు కామన్స్‌లో ప్రకటించెను. ఆ సంగతి నిజమైతే ఫ్రాంకోను గూర్చి చర్చిల్ ఇటీవల చేసిన స్తోత్ర పాఠంలో సవరింపు చేయబడునా? అని లేబరుపార్టీ సభ్యుడు ఎడ్వర్డ్స్ ప్రశ్నించెను.

రెక్కలబాంబుల దాడి

లండను, జూలై 4: రాత్రి, నేడు రెక్కల బాంబులు దక్షిణ ఇంగ్లండుపై దాడి జరిపినవి. రెండు కూల్చబడినవి. జననష్టం, ఆస్తి నష్టం సంభవించింది.

రాష్ట్రకౌన్సిల్స్‌కు అసెంబ్లీలగతి

ఇండియాచట్టం 93 వ సెక్షన్ సవరణ

బ్రిటిష్ ప్రభువుల సభలో చర్చ

లండన్, జూలై 4: రాష్ట్రాలలో కౌన్సిళ్ల ఆయుస్సును అధికం చేయడం, వైస్రాయికి సెలవు అదనంగా ఇప్పించడం, ఇండియా మంత్రి సలహాదార్ల సంఖ్య తగ్గింపులను ప్రతిపాదిస్తూ తేబడిన ఒక బిల్లు నేడు చర్చలేకుండానే రెండవ 'రీడింగ్' అయిపోయింది. (మూడవ 'రీడింగ్' అనంతరం కడపట వోట్లు లెక్కిస్తారు). మన్‌స్టర్ ప్రభువు బిల్లులోని అంశములను ఈ విధంగా వివరించెను: "సెక్షను 93 ప్రకారం మద్రాస్, బెంగాల్, యు. పి. బీహార్, అస్సాం రాష్ట్రాలలో అసెంబ్లీల జీవితం పొడిగించబడింది కాని, కౌన్సిళ్లకు ఆ నిబంధన వర్తించలేదు. ఇందు మూలంగా సెక్షన్ 93 ప్రకారం ప్రకటనల ద్వారా పొడిగింపైన అసెంబ్లీల ఆయుస్సుకు మించి 12 మాసాలు దాటేవరకు కౌన్సిల్ సభ్యుల సభ్యత్వం భాయంగా వుంటుంది. తర్వాత సంవత్సరంలో అనుకూలమైనపుడు యెన్నికలు జరుగుతవి.

జడ్జీల మార్పు

"ఈ బిల్లులోని మరో అంశం: హైకోర్టుజడ్జీని ఫెడరల్‌కోర్టు జడ్జీచేస్తే, మునుపటి హైకోర్టు జడ్జీ ఉద్యోగ వ్యవహారం యిక ఆయనకు లేనట్లే యెంచవలెను. ఇంతకు మునుపు నియామకమైన వారికి కూడా యీ నిబంధన వర్తించలేదు. ఇందు నిబంధన వర్తించలేదు. ఇందు

"ఇండియా మంత్రికి మునుపటి నిబంధనాలకు సరిపడింది, 8 మంది సలహాదారులకు తక్కువ, (12 మందికి యెక్కువ) వుండరాదు. ప్రస్తుతం ఆ 8 ని 5 చేయడమైనది. యుద్ధసమయం గనుక ప్రయాణపు చిక్కులు విశేషంగా వుంటున్నవి. అందుచేత ఈ మార్పు అవసరమైనది. అయితే సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది సలహాదారులతోనే ఇండియా మంత్రి వ్యవహారం నడిపించగలడు.

"వైస్రాయి సెలవుకు సంబంధించినది తర్వాతి అంశం. అవసరమైనపుడు సంప్రదింపులకు వైస్రాయిని, లేక సర్వసైన్యాధిపతిని పిలిపించవలసి వుంటుంది. ఇప్పటి నిబంధన ప్రకారం ఆ సమయం అయిన సెలవు కాలం క్రిందనే వచ్చేస్తుంది. ఆయనకు తర్వాత సెలవు మీద వెళ్లడానికి వీలుండదు. సంవత్సరానికి ఒక పర్యా

4 వ పేజీ చూడుడు

పంచగనిలో గాంధిజీ కాలక్షేపం

తులసీదాసు రామాయణం పారాయణ

ఆరోగ్యంలో క్రమానుగతాభివృద్ధి కన్పిస్తున్నది

పంచగని, జూలై 4: మహాత్ముడిచ్చట శాంతముగా కాలము గడుపుచున్నాడు. వర్షములు కురియుచుండుటచేత ఉదయం 6 నుండి రాత్రి 11 గంటలవరకు మాత్రమే విద్యుచ్ఛక్తి పనిచేయుచున్నది. దీపములు లేని కారణముచేత మహాత్ముడు మామూలు మాదిరిగా ఉ॥ 4-30 కు లేచుటకు బదులు దాదాపు 6 గంటలవరకు నిద్రించుచున్నాడు. దైనందిన ప్రార్థన ముగిసిన పిదప ఘంటకు గోరువెచ్చనీళ్లలో కలిపి త్రాగి వాహ్యాళికి వెళ్లును. చదునైన రోడ్డు వీధివరకు ఆరఫర్లాంగు మోటారులో వెళ్లి తరువాత డా॥ సుశీలా నాయరుతోను, మరియొక మిత్రునితోను కలసి దాదాపు రెండుమైళ్లు నడుచును. 'గాంధితో ఒక వారము' అను గ్రంథమునందు లూయీఫిషర్‌గారన్నట్లు మహాత్ముని రెండవ మిత్రుడుగా నందులకు పలువురు పోటీ పడుచుందురు. షికారుండి తిరిగి వచ్చి స్నానముచేసి మహాత్ముకు తులసీదాసు రామాయణమును పారాయణ చేయును. ఎవ్వరో ఒకరు గీతను మహాత్మునికి చదివి వినిపింతురు. తరువాత ఆయన ఫలహారముచేసి తనకు వచ్చిన ఉత్తరములను చూచుకొని వానికి సమాధానము వ్రాయవలసిన యెడల వ్రాయును. గ్రంథములను, పత్రికలను చదువును. ప్రస్తుతము పంచగనిలో పత్రికలు చాల తక్కువగా నున్నవి. తరువాత విశ్రమించును. లేదా శ్రీ రాజగోపాలాచారి, శాంతి కుమార్ ముఖర్జీ, ప్యారీలాల్, డా॥ సుశీలా నాయరు, డా॥ జీవరాజ మెహతా మున్నగు వారితోను, తన్ను చూడవచ్చిన వారితోను సరస సల్లాపములు గావించును. సాయంకాలము ఒక గంటసేపు నూలు వడుకును. తరువాత శ్రీ కన్నూ గాంధి, డా॥ సుశీలా నాయరుగారి యాజమాన్యమున జరుగు ప్రార్థనలలో పాల్గొనును. ప్రార్థనా సమయమున హరిజన నిధికి ద్రవ్యము వసూలుచేయుదురు. ఈ ప్రార్థన సమావేశములలో చాలమంది మహమ్మదీయులు, పార్సీలు కొనవచ్చుచున్నారు. గత సాయంత్రము మహాత్ముడు సముద్ర మట్టముకంటె నాలుగైదువేల అడుగుల ఎత్తుననున్న పీఠభూమివరకు పాదచారులు లేకుండ నడిచివెళ్లెను. ఈ షికార్లు, తన యిరువురు సైకోడులు ముక్తసరిగా మాట్లాడుమాటలు మహాత్మునికి ఆనందదాయకముగానున్నవి. మౌనవ్రతము బూనని సమయములలో మహాత్ముడు తనంతటతానే సంభాషణలో పాల్గొనును.

కాశీ హిందూ విశ్వవిద్యాలయోపాధ్యక్షులగు సర్ ఎస్. రాధాకృష్ణన్ గారు రేపు ఉదయము యిచ్చటికివచ్చి, రేపు సాయంత్రము పూనామీదుగా బొంబాయికి వెళ్ళెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

చాల హాయిగా నున్నాడు

పంచగనీ, జూలై 4: ఇచ్చటికి వచ్చినదిలగాయతు మహాత్ముడు సంపూర్ణముగా విశ్రాంతి గైకొనెను. ఇదివరకుంటె యిప్పుడు ఆయనకు చాల హాయిగా నున్నది. నే డెవ్వరు ఆయన దర్శనము

(2-వ పేజీ చూడుడు)

అమెరికా స్వాతంత్ర్య దినం

చాంగ్-కై-షేక్ సందేశం

చుంకింగ్, జూలై 4: అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో సందేశం పంపిస్తూ జనరల్ చాంగ్-కైషేక్ ఇలా ప్రకటించాడు: "వైశాఖ ప్రమాదం ఎదుర్కొంటున్నప్పటికీ, ఇతోధికంగా మిత్రరాజ్యాల సప్లయిలు అందితే, త్వరలో చైనాకు అంతిమ విజయం సంప్రాప్తం కాగలదు.

మాచిఖండు ప్రాజక్టు

మదరాసు-జయపూరు ఒడంబడిక

మదరాసు, జూలై 5:— మాచిఖండు హైడ్రోఎలెక్ట్రిక్ ప్రాజక్టుపరించి ఒరిస్సాప్రభుత్వంవారి ప్రకటనలో, జయపూరు సంస్థానం మదరాసు ప్రభుత్వంవారితో గావించుకొన్న ఒడంబడికగూర్చి తమకేమి తెలియదని గలదు. ఈ విషయమయి యిచట అధికారవర్గములందు విచారింపగ, మాచిఖండు ప్రాజక్టుకి సంబంధించిన నదియు స్థలము జయపూరు సంస్థానంలోను, మదరాసు రాష్ట్రంలోను కూడియున్నవి. కావున సంస్థానంతో మదరాసు ప్రభుత్వం గావించుకొన్న బదంబడికకు ఒరిస్సాప్రభుత్వం ఎట్టి ప్రతిబంధకం కలిగించనేరదని తెలియుచున్నది.

తుంగభద్ర ప్రాజెక్టు విషయమున మదరాసు ప్రభుత్వం మైసూరుతోను, హైదరాబాదుతోను వేరువేరుగ ఒడంబడికలు గావించుకొన్నటులే, మాచ్‌ఖండు గూర్చి గూడ జయపూరుతోను, ఒరిస్సాతోను వేరువేరు

4-వ పేజీ చూడుడు



ఇండియానుండి బర్మారంగంలోని అరణ్యమధ్యంలో గల ఒక ఆశ్రయానికి అమెరికా ముస్తాంగ్ విమానాల ప్రయాణం.

పర్వతదుర్గం ఉఖ్రుల్ పతనం

బిషన్‌పూర్ రంగంలో తీవ్ర శత్రు ప్రతిఘటన

సింహళం, జూలై 5: శత్రులు సప్లయి కేంద్రము, మంచిపర్వత దుర్గము అయిన ఉఖ్రుల్ గ్రామం మిత్రసేనల వశమవటం, బిషన్‌పూర్‌మీద ఇక దెబ్బపడుతుందని భయంతో శత్రు దెబ్బకొట్టవచ్చు నని ఎంచటం,- ఇవీ ఇవాళ బర్మాయుద్ధ విశేషాలు.

ఆగ్నేయ ఆసియా కమాండ్ ప్రకటన ఈవిధంగా వుంది: "మిత్రసేనలు ఉఖ్రుల్‌ను పట్టుకున్నయి. ఉఖ్రుల్ చుట్టుపట్ల గ్రామాల్లో కడవలతో పోసినట్లు వానకురుస్తోంది. ఇంఫాల్ రస్తాన ఉఖ్రుల్‌కు 12 మైళ్లలో వున్న సాంగెహాల్ విశ్రాంతి భవనంవద్ద యుద్ధం జరుగుతోంది పోర్బంగ్‌లో ఇంకా శత్రువు సాంతం పోలేదు. ఇంఫాల్ తూర్పుగా బయలుదేరిన మిత్రసేనలు 25 మైళ్లు ముందుకువెళ్లి ఇద్దరు ఆఫీసర్లను 29 రు శత్రుసైనికులను ఖైదీలుగా పట్టుకున్నారు. బిషన్‌పూర్‌వద్ద మన ఫిరంగిదళం కొట్టికొట్టి ఒక శత్రుస్థావరాన్ని పట్టుకొంది. పాలెల్ తూర్పున శత్రువుకు సప్లాలు కలిగిస్తున్నాం. ఆరఖాన్‌లో గస్తీచర్యలు చురుకుగా సాగుతున్నయి. మిట్కినారంగంలో పెద్ద మార్పేమీ లేదు. మోగాంగ్ లోయలో వ్యవహారం మందగొడిగా వుంది. మిట్కినా ముఖ్య విమానాశ్రయంపైకి శత్రువులు మూడుసార్లు వచ్చి ఏమీ సాధించలేకపోయారు. లాయిలాపద్ద ఒక శత్రు తిరుగుదాడిని తిరుగగొట్టి ½ మైలుదూరం ఒకచైనా సేన జల్లిపోయింది. మాయూ శ్రేణుల ప్రాంతాల గ్రామాల శత్రు గస్తీసేనలతోలేశాం."

ఇంఫాల్ ప్రాధాన్యత

అ. ప్రె. యుద్ధవిలేఖరి అలన్ హంఫ్రీస్ ఇట్లా వ్రాస్తున్నాడు. "ఉఖ్రుల్ మిత్రవశ మవటంతో ఇంకో శత్రువ్యూహం తారుమారై పోయింది. ఈ గ్రామం 5000 అడుగుల ఎత్తునవుంది. 15 వ శత్రుసేనకు మంచి సప్లయి కేంద్రంగా వుంటూ వచ్చింది. చింద్విన్‌కు, ఇంఫాల్‌కు పోయే మార్గాల కీలకస్థానం. విపరాలింకా అధికారులు తెలియపరచలేదు. వూళ్లో శత్రువు అంతగా ఎదిర్చినట్లు కనిపించదు. ఇంఫాల్ యిక్కడికి 40 మైళ్లు. ఉఖ్రుల్ గ్రామం నుంచి పర్వతదుర్గం ఇక్కడ శత్రువుకు స్వస్తి చెప్పటంతో 14 వ సేన ఇక ఓపన్ పూర్‌పై వృష్టి సారించి, అక్కడ కళ్ళ కనక్కోవచ్చు. శత్రు ప్రతిఘటన ఆ రంగంలో జాస్తీగా వుంది. అతి భీకరమైన యుద్ధం జరుగుతోంది. మిత్ర సేనలు దెబ్బ పడకుండానే శత్రువు దెబ్బ తియ్యొచ్చు. ఇంకా కొలుదువ్వే స్వభావం కనిపిస్తూనే వుంది. 16 గంటలుగ ఇంఫాల్ రంగంలో ఏకతీరున వాన కురిసింది. పాల్బంగ్‌లో శత్రువు బాగా బలంగా కూర్చున్నాడు. అక్కడనుంచి వాణ్ణి కదపటం గగనమౌతోంది. వాన కూడా దాపురించిందాయె.

రెండు విజయాలు

నార్మండీలోవున్న బ్రిటిష్, అమెరికన్, కెనడియన్ సేనలు రెండు ప్రధాన విజయాలను సాధించినవని సుప్రీమ్ కార్యాలయం నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. ఒకటి ఇంకా తెలుపుతున్న వివరాలు ఇవి: "అమెరికన్ సేనాని జనరల్ ఓమార్ బ్రాడ్లీ కింద వున్న సేనలు ఈశాన్య, వాయవ్యదిశలనుంచి కస్టుకు వచ్చి లాహే పట్టణానికి మైలూ ఆరు ఫర్లాంగుల దూరంలోకి చేరగలిగినవి. అమెరికన్ సేనలు 18 మైళ్ల రంగంలో గత 24 గంటలలోనూ సగటున ఒకటిన్నరమైలు వరకూ పురోగమించినవి. ఎక్కడో ఒకచోట రెండుమైళ్లవరకు ముందుకు చొచ్చుకుపోయి కూడా వుండవచ్చు.

నార్మండీ యుద్ధరంగ తూర్పుభాగంలో కేన్ దిశగా ఒకటిన్నరమైళ్లు పురోగమించిన మీదట బ్రిటిష్, కెనడియన్ సేనల సంధింపు జరిగింది.

కెనడియన్ సేనలు కార్పికెట్‌ను పట్టుకుంటే, బ్రిటిష్ సేనలు వెర్సాన్‌ను ఆక్రమించుకున్నవి. వెర్సాను కార్పికెట్‌కు రెండున్నర మైళ్లు దక్షిణంగా వున్నది. ఈ విజయాల ఫలితంగా బ్రిటిషు కెనడియను సేనలు కేన్‌కు 4 మైళ్లదూరంలోకి చేరగలిగినవి. మిగత బ్రిటిషుసేనలు ఉత్తరదిశగా కేన్‌కు 3 మైళ్ళలో మాత్రమే వున్నవి.

రోమెల్ పాంకెర్‌దళాలలో అధిక భాగాన్ని బ్రిటిషు, కెనడియను సేనలే ప్రతిఘటిస్తున్నవి. ప్రస్తుతం కార్పికెట్ వద్ద యుద్ధం జరుగుతున్న విమానాశ్రయం గ్రామానికి కొద్దిగాపశ్చిమంగా 800గజాల దూరంలో వున్నది.

ఓడానువద్ద ఏర్పడిన స్థావరంనుంచి బ్రిటిషుసేనలు ఈశాన్యదిశగా విజృంభించి నది ఉత్తరపు గట్టుపైగా పురోగమించినవి. మిత్రసేనలు ఆక్రమించిన సెయింట్ రెమిడీ లాండిస్ ఛెర్బోర్గ్ పశ్చిమ కోస్తా కు ఒక మైలు దూరంలోను, లాబోరీ అనే గ్రామం లా హేకు 3 మైళ్ళదూర్పుగాను వున్నవి. కారెంటాన్ ప్రాంతంలో స్వల్ప పురోగమనం చేశారుంది గాని, పరిస్థితిలో మార్పేమీ లేదు.

2 వ పేజీ చూడుడు

హెంగ్యాంగులో పోరాటం

ఏకాయిలో శత్రుసేనలు దిగెను

చుంకింగ్, జూలై 3: హునాన్ రాష్ట్రంలో రహదారుల ప్రధాన కూడలి స్థలమైన హెంగ్యాంగులో చొచ్చుకొని వచ్చిన శత్రు దళాలను ఒక చోటకుండి చైనా దళ మొకటి తరిమివేయ గల్గెను. ఇక్కడికి సమీపాన గల అమెరికను విమానాశ్రయాన్ని పట్టుకొన్న తరువాత జపాను సేనలు ఒకవారం ముందు యీపట్టణములో చొచ్చుకొని నాగల్గెను. క్వాంగుటాంగు దక్షిణ కోస్తాలో పకౌయివద్ద జపాను దళాలు తొలగిగదిగినవి. అవి దక్షిణదిశగా నానింగ్ వైపు వెళ్ళవచ్చునని వెంచబడుతున్నవి. (రాయిటరు)

ఒకకొండను చైనాసేనలు పట్టుకొన్నవి

చుంకింగు, జూలై 4: మిట్కినా రస్తాన టెంగ్‌చంగ్ పైతొంగిమానే రక్షణయుతమైన ఒక పర్వతాన్ని చైనాసేనలు పట్టుకొన్నవి. లంగ్ లింగ్‌కు రెండుమైళ్ల లోకి ఇంకోసేన వెళ్లింది.

లోకోద్ధరణ సంఘం

వాషింగుటను, జూలై 3: లోకోద్ధరణ సంఘ కౌన్సిల్ సమావేశం సెప్టెంబరు 15వ తేదీన మాంట్రియల్ నగరంలో జరుగుతుంది.

రెండు విజయాలు

నార్మండీలోవున్న బ్రిటిష్, అమెరికన్, కెనడియన్ సేనలు రెండు ప్రధాన విజయాలను సాధించినవని సుప్రీమ్ కార్యాలయం నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. ఒకటి ఇంకా తెలుపుతున్న వివరాలు ఇవి: "అమెరికన్ సేనాని జనరల్ ఓమార్ బ్రాడ్లీ కింద వున్న సేనలు ఈశాన్య, వాయవ్యదిశలనుంచి కస్టుకు వచ్చి లాహే పట్టణానికి మైలూ ఆరు ఫర్లాంగుల దూరంలోకి చేరగలిగినవి. అమెరికన్ సేనలు 18 మైళ్ల రంగంలో గత 24 గంటలలోనూ సగటున ఒకటిన్నరమైలు వరకూ పురోగమించినవి. ఎక్కడో ఒకచోట రెండుమైళ్లవరకు ముందుకు చొచ్చుకుపోయి కూడా వుండవచ్చు.

నార్మండీ యుద్ధరంగ తూర్పుభాగంలో కేన్ దిశగా ఒకటిన్నరమైళ్లు పురోగమించిన మీదట బ్రిటిష్, కెనడియన్ సేనల సంధింపు జరిగింది.

కెనడియన్ సేనలు కార్పికెట్‌ను పట్టుకుంటే, బ్రిటిష్ సేనలు వెర్సాన్‌ను ఆక్రమించుకున్నవి. వెర్సాను కార్పికెట్‌కు రెండున్నర మైళ్లు దక్షిణంగా వున్నది. ఈ విజయాల ఫలితంగా బ్రిటిషు కెనడియను సేనలు కేన్‌కు 4 మైళ్లదూరంలోకి చేరగలిగినవి. మిగత బ్రిటిషుసేనలు ఉత్తరదిశగా కేన్‌కు 3 మైళ్ళలో మాత్రమే వున్నవి.

రోమెల్ పాంకెర్‌దళాలలో అధిక భాగాన్ని బ్రిటిషు, కెనడియను సేనలే ప్రతిఘటిస్తున్నవి. ప్రస్తుతం కార్పికెట్ వద్ద యుద్ధం జరుగుతున్న విమానాశ్రయం గ్రామానికి కొద్దిగాపశ్చిమంగా 800గజాల దూరంలో వున్నది.

ఓడానువద్ద ఏర్పడిన స్థావరంనుంచి బ్రిటిషుసేనలు ఈశాన్యదిశగా విజృంభించి నది ఉత్తరపు గట్టుపైగా పురోగమించినవి. మిత్రసేనలు ఆక్రమించిన సెయింట్ రెమిడీ లాండిస్ ఛెర్బోర్గ్ పశ్చిమ కోస్తా కు ఒక మైలు దూరంలోను, లాబోరీ అనే గ్రామం లా హేకు 3 మైళ్ళదూర్పుగాను వున్నవి. కారెంటాన్ ప్రాంతంలో స్వల్ప పురోగమనం చేశారుంది గాని, పరిస్థితిలో మార్పేమీ లేదు.

2 వ పేజీ చూడుడు

వైట్‌రష్యాలో మంచివిజయం

తూర్పుప్రష్యావైపు రష్యన్ పురోగమనం

మాస్కో, జూలై 4:— పోలోట్స్కు రష్యనులు ఆక్రమించారని యీరాత్రి చెలువడిన మార్షల్ స్టాలిన్ ఉత్తరపు చెబుతోంది

తూర్పు ప్రష్యావైపు ఎర్రసైన్యపు దళాలు కడు ఉధృతంతో పురోగమిస్తున్నయి. మింస్కు వద్ద పెద్ద గండి ఏర్పడినందున అదిబర్లిను కు యిప్పుడు ముఖద్వారమైయున్నదని పోవియటు వ్యాఖ్యాతలంటున్నారు. సోవియటు సైన్యాలు రోజుకు 20 నుండి 25 మైళ్లకంతున ఏకధాటిగాతూర్పుప్రష్యా, బాల్టిక్ ప్రదేశాలకు వెళ్లేదూరాలమీద ముందుకు సాగుచున్నవి. ఈ సైన్యాలు ద్విన్స్కు, డాగావిల్స్‌పాల్నా అనుపట్టణాలను ఉద్దేశించి దాడులు సాగిస్తున్నయి. యుద్ధానికి పూర్వం పోలెండులో యీ పట్టణాలు కలవు. ఇవన్నీ వార్సాను కలిపేముఖ్యరహదారులలో నున్నయి పోలోట్స్కు పతనంవల్ల ద్విన్స్కు, రిగాలకు సులభమార్గం ఏర్పడెను.

స్టాలిన్‌గ్రాడు అనంతరం మళ్లీ యిపుడు వైట్‌రష్యాలో జర్మనులు విశేషముగా లొంగిపోవడం తెటస్థీంచుచున్నది. రష్యన్ విజయాలవల్ల వారిధృతియే చెడిపోయినది. కాలెయిన్ భూ సంధిలో రష్యనులు ఒక పెద్దదాడి ప్రారంభించారని నేటి ఫినిషుప్రకటన తెలుపుతోంది. అతి భీకరపోరాటము సాగుచున్నది. రష్యనులు ఫినిషు రక్షణశ్రేణిలో ఒక చోట చొచ్చుకొని పోయారు.

మింస్కు ప్లట్సు పోలోట్సు పట్టణాలకు పశ్చిమంగాను వాయవ్యముగను 40 మైళ్ళ దూరమునకు రష్యనుసేనలు ముందుకు వెళ్లియున్నాయని జర్మను వార్తాసంఘం తెలుపుతోంది. అన్నిచోట్ల జర్మను దళాలు రష్యనుల చక్రబంధములో చిక్కుకొని పోతున్నాయి.

మాస్కో, జూలై 5: సోవియటు విమానాలు జూలై 3 వ తేదీ రాత్రి విల్నాను బాంబుచేశాయి. అక్కడి మూడు రైళ్లు విశేష యుద్ధసామగ్రి యిందుమూలాన నష్టమయ్యెను. జర్మనులు పోలోట్సుకు వద్ద నిర్మించుకొనియుండిన "పెద్దపులి" రక్షణ శ్రేణినికూడా రష్యనులు ఛేదించి వేశారు మింస్కు వాయవ్యంగా అడవులు బురదప్రదేశాలలో రష్యనదళాలు చాలాకష్టమ్మీద పురోగమిస్తూ నగూర్ నకి చేరాయి. మింస్కు బొబ్రూయిస్కు ఉత్తరాన ఒక రష్యన్‌దళము 1200 శత్రు సైనికులకు పైగా హతమార్చెను. బాల్టిక్ వీచీ వైపున జర్మనులు కొన్ని తిరుగుదాడులు గావించిరికాని వారికి అపారనష్టం కలిగెను. రాయిటరు.

'ఇది మనకు గొప్ప అపజయం'

గాంధి-వేవెల్ లేఖలపై ఫెన్నర్ బ్రాక్వే వ్యాఖ్య

లండను, జూలై 4: గాంధిజీని కలుసుకొనడానికి వైస్రాయి నిరాకరించడం, యుద్ధంలో పెద్ద సంప్రాప్తం కాగల పెద్ద ఓటమికి సమానమని ఫెన్నర్ బ్రాక్వే నేడు యూనైటెడ్ ప్రెస్ (ఇండియా) విలేఖరితో చెప్పాడు.

"గాంధీని హిట్లరువలె బ్రిటిషు ప్రభుత్వం పరిగణిస్తున్నది. హిట్లర్‌తో సంప్రదింప నిరాకరించినట్లే గాంధీజీతో మాట్లాడడం నిరాకరిస్తున్నది. ఇది మిలిటరి వేత్తల తత్వంగాని, రాజకీయ వేత్తల పంథాగాదు"

"ఇండియా, సామ్రాజ్యాల దాస్య విమోచనాన్ని త్రోసి రాజనిచేసే యుద్ధప్రయత్నానికి యత్నఫలం ఏమవుతుంది?" అని బ్రాక్వే వ్యాఖ్యానించాడు.

(బ. ప్ర. వి.)

ఆంధ్ర పట్టభద్రులకు విన్నపము

రేపు జరుగబోవు ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సెనేటు ఎన్నికలయందు రిజిస్టర్డు పట్టభద్రులస్థానములలో ఒకదానికి నేను అభ్యర్థిగా నిలుచుచున్నాను. ఆంధ్ర పట్టభద్రసోదరులెల్లరును నాకు ఓటువేయ ప్రార్థన.

నూతిపీడు, 3—7—44. రంగయ్యప్పారావు బహద్దరు, ఎం. ఏ., ఉద్యోగ కుమారరాజా.

కావలెను

మద్రాసురాజధానిలో సబ్ ఆఫీసులు స్థాపించుటకు మెట్రిక్యులేషను ప్యాసయినవారుకాని, కానివారుగాని కావలెను. వివరములకు: The Indo - Finance & Transportation Corporation, Delhi.

రైల్వేలలో ఉద్యోగములు కోరువారు 300 మంది అభ్యర్థులు కావలెను. సెలవరి స్కాలర్‌షిప్పు, యూనిఫారము. రైలుఖర్చు ఇవ్వబడును. స్టాంపుతో ఈక్రింది వారికి వ్రాయుడు: The Superintendent, Ry. Training School, Ambala City.

జంషెడ్‌పూర్ డైరెక్టర్ల బంగళాకు మంచి అనుభవముగల ఒక బట్లరు, బేరరు (సామాన్లు వగైరా మోయువాడు), వంటవాడు, వంటవానికి తోడుమనిషి కావలెను. తీసికొనబడిన దరఖాస్తుదారులు రెండునెలల వరకు ప్రొబేషనుపై నుందురు. కంపెనీ నిబంధనలప్రకారము, కరవుభత్యము, ఎమర్జెన్సీ బోనసులకు అర్హులైయుందురు. ఉచితముగ ఎలెక్ట్రిసిటీ కలిగిన బసలు యివ్వబడును. వయసు, పూర్వానుభవము, కోరెడి జీతము తెల్పుచు దరఖాస్తులు, ఇటీవల పొందియుండిన మూడు యోగ్యతాపత్రములతో సహా ది 31-7-1944 లోపున ఈక్రిందివారికి పంపవలెను.

ది చీఫ్ టౌన్ అడ్మినిస్ట్రేటరు, టాటా బరక్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, జంషెడ్‌పూర్.

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in eleven fast and shining colours. Sold every where. Agents wanted at all important towns.
DIAMOND SOAP CO., Bombay No. 4

దేరైటపోలో దార్కుడూము పనివారు కావలెను. 40 రు నుండి 50 వరకు. ట్రాపైడు ఆయిల్ పెయింటింగు తెలిసిన ఆర్టిస్టు కావలెను. 70 నుండి 80 రు వరకు పైర్లో ఇవ్వవలయును.
ఆంజనేయ స్టుడియో,
హోసకోట (బల్లారిజిల్లా)

వెల్లింగ్టన్
మౌంటురోడ్డు: Phone : 2394.
ప్రతిరోజు మ॥ 3-30, సా॥ 6-30 రా॥ 9-30
గరుడ గర్వభంగము
ఈ సం॥ ఉత్తమోత్తమ పౌరాణిక చిత్రము

ప్రేమలేఖలు
ఇద్దరు ప్రియులమధ్య జరిగిన రహస్యపు టుత్తరప్రత్యుత్తరములు. యౌవనప్రేమోద్రేకములతెల్పు ఆపూర్వమగు 28 పైర్వేటు దస్తరములు వెల రు 2/8/- ణు. మొదట కొనిన 100 మందికి ప్రత్యేకపు తగ్గింపుధర రు. 1/4 పోస్టేజి అ. 4. వ్యర్థపడండి. ఆలస్యంచేస్తే లాభం లేకపోవచ్చు
KARTAR SINGH ATISH,
59, Lal Chauk, Lahore.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును
స్త్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.
విధుయ సింధూరము

కుష్ఠు, బొల్లివగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

ఘనసారవందిని
ఎసుపు, పసిమి, తెలుపుగల శిగలు, చూర్ణపుపంట. స్త్రీలకు ఎముపాచాలను పట్రాయించుట లసుపానమునకు ఉపయోగిస్తుంది. సోపెడి 2-4 పోసెటి 0-10-0
పి. శి. ఎ. అండు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

శ్రీమద్భగవద్గీత
టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
కద్దరుబైండు వెల రూ. 2-0-0.
ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆషాఢ శు॥ పూర్ణిమ 1944 సం॥ జూలై 6 గురువారం

గు॥ పూ ప 11-2పూషా రా 9-12వర్జ్యం ఉ 7-31 మె, వ తె 5-13 కు

బ॥ ప్రథమ జూలై 7 శుక్రవారం

శు॥ ప్ర ప 9-26 ఉషా రా 8-31 శే వ ఉ 6-45 వర్జ్యం రా 11-23 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆషాఢ శు॥ పూర్ణిమ గురువారము

విద్యార్థుల అగచాట్లు

"స్థానిక ఉన్నతపాఠశాలలో కొత్తగా విద్యార్థుల చేర్చుకోడానికి అవకాశము లేదని పాఠశాలాధికారులు దెల్పుచున్నారు. ప్రవేశము నిరాకరింపబడిన వందలకొలది విద్యార్థులు దారితెన్నులుదెలియక సకల చిక్కులబడుచున్నారు." అని అనంతపురమునుండి వార్త. ఒక్క అనంతపురమునందే గాదు, మదనపల్లి, చీరాల మొదలగు తెలుగు జిల్లాలయందనేక ఇతరప్రాంతముల నుండి గూడ ఇట్టి విషాదకథనములే వినవచ్చుచున్నవి. ఏలూరువంటి పట్టణమున అయిదువందలమంది విద్యార్థులు ఉన్నతపాఠశాలయందు ప్రవేశము లభింపక అల్లాడుచున్నటుల వేరొకచో ప్రకటింపబడినవార్తవలన దెలియవచ్చును. పాఠశాలలు ప్రారంభమై ఇరువది రోజులుపైగా నైనది. అయినను, తెలుగుజిల్లాలయందన్నిటను వ్యాపించి యున్న ఈవిద్యాసౌకర్యముల లోటును తొలగించుటకు అధికారు లింకను ఏ విధ మగు చర్యను గైకొనుటుండక పోవుట శోచనీయము.

అనేక ఇతరవిషయములయందు వలెనే విద్యాసౌకర్యముల విషయమున గూడ తెలుగు జిల్లాలు ఈ రాష్ట్రమునందలి ఇతరజిల్లాల కంటె చాల వెనుకబడియున్నవి. ఈ ప్రాంతములలో యువకులకు విద్యాసౌకర్యము లొసగు కళాశాలల సంఖ్యయు, ఉన్నత పాఠశాలల సంఖ్యయు గూడ చాల తక్కువ. గత మార్చిమాసమున జరిగిన స్కూలు ఫైనలు పరీక్షకు రాష్ట్రమందంతను కలసి 30500 మంది విద్యార్థులు హాజరైరి. వీరిలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతపు విద్యార్థులసంఖ్య 9050 మించలేదు. ఆంధ్రప్రాంతపు విస్తీర్ణమును జనాభాను పోల్చి చూచిన యెడల ఈసంఖ్యఎంతఅల్పమైనదో వేరుగ చెప్పనక్కరలేదు. తెలుగు ప్రాంతములలో విద్యార్థుల సంఖ్య ఇంత స్వల్పముగ నుండుటకు, విద్యాసౌకర్యములు లేకపోవుటయే ప్రధాన కారణ మని వేరుగ చెప్పనక్కరలేదు.

ఇంతవరకుకు అధికారులు, ప్రజలలో విద్యాసక్తి తక్కువని దెలుపుచు, ఇది దేశీయ రాజకీయాభ్యున్నతికి గూడ ప్రతిబంధకముగనున్నదని ఆక్షేపించుచుండిరి. విద్యార్థులు పైతరగతులలో ప్రవేశించి విద్యార్జనను సాగించకపోవుటవలన, ప్రాథమిక విద్యావిధానముపై అధికారులు వెచ్చించుచున్న సొమ్ము వ్యర్థమైపోవుచున్నదని నుడువుచు చాల ప్రాథమిక పాఠశాలలు రద్దు చేయుటకు గూడ నిశ్చయించి యుండిరి. కాని నేడు ఉన్నతపాఠశాలలయందును, కళాశాలలయందును కన్పించు దృశ్యము లిందుకు పూర్తిగ విరుద్ధముగ నున్నవి. ప్రాథమికపాఠశాలలనుండి ఉత్తీర్ణులై వచ్చిన విద్యార్థులకు మధ్యమ పాఠశాలలయందు గాని ఉన్నత పాఠశాలలయందు గాని, తావు లభింపక, నిరాశావశులై చదువుల విరమించుకొనవలసివచ్చుచున్నది. వీరు అధమము ఉన్నత పాఠశాలలలో నైన విద్యను పూర్తి చేసిననే గాని, కళాశాలల గాని సాంకేతిక విద్యాలయముల గాని ప్రవేశించుటకు వీలులేదు. వీరిసమయమున చదువు మానుకొనవలసివచ్చిన యెడల, వారింతవరకు విద్యాభ్యాసమునకు వెచ్చించిన సొమ్మును అనేకవత్సరముల కృషియుగూడ పూర్తిగవ్యర్థమైపోవును. వారి కీసమయమున విద్యాసౌకర్యముల నిరాకరించుట వలన వారి జీవితములను, కుటుంబములను నడిసముద్రమున ముంచినట్లగును. విద్యాసౌకర్యములకొరకు ప్రజలిట్టి అవస్థలుపడుచుండ, అధికారులు, తమ కేమియు పట్టనట్లు చూచుచు నూరకొనుట కంటె బాధ్యతావిరహిత మగు ప్రవర్తన యుండదు.

ప్రజలకు గావలసిన విద్యాసౌకర్యముల కల్పించుట ఏ దేశము నందుగాని ప్రభుత్వము యొక్క ప్రథమధర్మము. మదరాసు ప్రభుత్వమున కిపుడు ఆదాయపు చిక్కు ఏ మాత్రము లేదు. ఖర్చును మించిన ఆదాయపు నిలువలలో తేలి యాడుచున్నది. అట్టిచో, విద్యాసౌకర్యముల విషయమున తమ కనీస ధర్మమును నిర్వర్తించుటకుగాను, తగినంతమంది విద్యార్థులు గల ప్రాంతములలో వెంటనే ఉన్నత పాఠశాలల నెలకొల్పుటకు ప్రభుత్వము వెంటనే పూనుకొనుట కేవిధ మగు ప్రతిబంధకమును గనుపింపదు. అందు కేమైన ఆటంకము లున్న యెడల, ఇపుడున్న ఉన్నత పాఠశాలలలోనే —నిబంధనల సడలించి — ఎక్కువ మందిని చేర్చుకొనుటకు, ఏర్పాటు లెందు కొనర్ప రాదు? విద్యాశాఖాధికారియు, ప్రభుత్వమును గూడ, ఇప్పటికైనను, ప్రజల కష్టములను, తమ విధ్యుక్తధర్మమును గమనించి, పాఠశాలలలో ప్రవేశము లేక అల్లాడుచున్న విద్యార్థులందరకును వెంటనే విద్యాసౌకర్యముల కల్గించెదరని ఆశించెదము.

పాకిస్తాన్ అంగీకారయోగ్యం

పిఠాపురం యువరాజాగారి అభిప్రాయం

"పిన్నా: పాకిస్తాన్" అనే శీర్షికతో ముస్లింలీగ్ వాణి "డాన్" పత్రికలో పిఠాపురం యువరాజాగారు వ్రాసిన ఒక వ్యాసంలోని కొన్ని అంశములు దిగువను వివరింపబడినవి.

"దేశంలోని రెండు పెద్ద సంఘములకు మధ్య మైత్రిని కలిగింపడానికి పాకిస్తాన్ సంపాదనే మార్గమని జిన్నాగారి నిశ్చయమైనట్లు నాకు రూఢిగా తెలిసింది.

"ఆయనగారి పాకిస్తాన్‌విధానం నిపుణుడైన రాజకీయవైద్యుని ప్రత్యేక చికిత్స వంటిది.

"...దేశంలో గల ప్రస్తుత పరిస్థితులను గమనించి, ముస్లిములలో అత్యధిక సంఖ్య మంచికో, చెడ్డకో దానిని (పాకిస్తాన్) కోరుతున్నది గనుకనూ, దానిని అంగీకరించి తీరవలెను. చాలకాలంక్రితమే నే నీ అభిప్రాయానికి వచ్చాను. ఇప్పుడా అభిప్రాయం నాలో మరింత సదృఢమైనది.

"రాజీపడవలెనని పిన్నాగారికి ఆర్చ్‌బిషప్ క్రిప్స్ ప్రతిపాదనలను నిరాకరించక మునుపు, గాంధి, జవహర్‌లాలు నెహ్రూగారలతో సమాధానానికివచ్చి, అందరు కలిసి ఏకోన్ముఖంగాకృషిజేయడం సాధ్యం కావడానికై ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. ముస్లిమ్‌లీగ్‌కును నాయకులకున్నించివుంటే, బహుశా క్రిప్స్‌రాయబారం విఫలం అయ్యేదికాదు. భారత దేశచరిత్ర మరొక మార్గంలో నడిచేది."

కాగితం కంట్రోలు ఆర్డరు

పత్రికారచయితల సంఘంవారి అసమ్మతి

బొంబాయి, జూలై 4: కాగితం కంట్రోలు (ఎకానమీ) ఆర్డరు విషయమున భారత పత్రికారచయితల సంఘం కార్యవర్గమువారు ఈక్రింది తీర్మానమామోదించిరి: "1944 సం॥పు కాగితం కంట్రోలు ఆర్డరునందలి పరతులు చాల తీవ్రమైనవిగా నున్నవి. న్యూస్ ప్రింటు ఉపయోగింపని పత్రికల క్షేమమునకును, అట్టిపత్రికలలో పనిచేయు పత్రికారచయితల క్షేమమునకును, ప్రజల క్షేమమునకును అవి భంగకరముగా నున్నవి. ఈ కారణముచేత పదకు ఉత్తరువుకు ఈ సంఘమువారు అనుమతి దెలుపుచున్నారు. దానివల్ల నష్టపడువారి ప్రతినిధులతో సాలోచించి దానిని తగు విధముగా మార్చువరకు ఉత్తరువు అమలును ఆపుచేయవలసినదని సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

అ. ప్రె.

బ్యాంకులలో పెద్ద నోట్లకు ఆచూకీ చిరా

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, జూలై 4: రూ 500 లు గాని అంతకుమించిన పెద్ద మొత్తములకు గాని సంబంధించిన కరెన్సీ నోట్లను బ్యాంకులకు ఎవరైనా తెచ్చియిచ్చిన యెడల, అట్టినోట్లను బ్యాంకులలోనుండి తీసికొన్న యెడలను యిచ్చినవారిపేరును తీసికొన్నవారి పేరును అడ్రెసును బ్యాంకులలో ఒక ప్రత్యేక చిరాలో వ్రాసియుంచవలెనని బ్యాంకులకు ఉత్తరువులు జారీచేయబడెను. ఇంకంటాక్సు చెల్లించవలసిన బాధ్యత లేకుండా తప్పించుకొనుటకై కొందరు ఇటువంటి పెద్ద కరెన్సీ నోట్లను తీసికొని, ద్రవ్యమును సులభంగా రహస్యంగా దాచుకొనుచున్నారని గవర్నమెంటుకు తెలిసింది.

అదిన్నిగాక, కొందరు గవర్నమెంటు ఉద్యోగులు దొంగచాటుగా సంపాదించిన ద్రవ్యమును సులభంగా దాచుకొనుటకు వీలుగా యీ పెద్ద నోట్లను తీసికొనుచున్నారని కూడా అనుమానం గవర్నమెంటుకు కలిగింది.

బర్మాలో భారతీయుల వలస

న్యూఢిల్లీ, జూలై 4. ఇండో-బర్మా వలస సబ్‌కమిటీ జూలై 10 వ తేదీన ఢిల్లీలో సమావేశమగును. బర్మా ఖాళీచేయుటకు పూర్వం బర్మాలో 5 సంవత్సరములు కాపురంఉన్న భారతీయులందరు అచ్చటి నివాసులుగా పరిగణింపబడుదురు. బర్మాలో ప్రభుత్వోద్యోగులుగా నున్నవారందరు కూడా బర్మావాసులుగానే భావింపబడుదురని బర్మాప్రభుత్వం అంగీకరించింది. ఈ ఒడంబడిక కొలది సంవత్సరములవరకు వర్తించునట్టిదై యుండును. ఇండియానుంచి బర్మాకు పంపబడే కార్మిక జనవిషయంలో మాత్రము యింకా చర్చించవలసియున్నది. అట్టి కార్మికజనం తిరిగి బర్మానుండి పంపివేయబడుదురని బర్మాప్రభుత్వం నాదించుచున్నది.

అ. ప్రె.

సరళాదేవిపై చర్య

కటకము, జూలై 4. ఒరిస్సా ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ తాత్కాలిక నాయకురాలగు స్వామి విచిత్రానందదాసుగారు శ్రీమతి సరళాదేవిగారిపై డిసిప్లినరీ చర్యనైకొని, ఆమెను పార్టీ సమావేశకర్త హోదానుండి తొలగించెనని తెలియుచున్నది. మంత్రివర్గమునకు తోడ్పడవలెనని ఆమె కృషాసింధు భూటా యమ్. యల్. ఏ. గారిని ప్రోత్సహింప ప్రయత్నించినందులకు ఈ చర్యనైకొనబడినది.

అ. ప్రె.

రాజకీయ ఖైదీల విడుదల

ఒరిస్సా గవర్నరు ప్రకటన

కటకం, జూలై 4: ఒరిస్సా గవర్నరు పత్రికా విలేఖరులకు యీ క్రింది విషయములను తెలియజేసెను.

కొందరు రాజకీయ నిర్బంధితులను విడుదలచేయు విషయమై అధికారులు అంగీకరించారు. తదితర నిర్బంధితుల విడుదల విషయమై ఆలోచించి సలహా యిచ్చుటకు ఒక సలహాసంఘము నియమింపబడెను.

యుద్ధ సహాయమైన కృషితోబాటు ఆహారసమస్యకు కూడా పరిష్కారింపవలసి యున్నది. మంత్రివర్గ నిర్ణయములో ఒక క్లిష్టపరిస్థితి ఏర్పడినది. ఆ కీలకమార్గములో నుంచి గట్టెక్కితిమి.

మహాత్మునికిఛాంగైషేక్ సందేశం

రాధాకృష్ణ పండితుడు అందజేయుచున్నాడా?

పంచగని, జూలై 4 — ఆరోగ్యం కుదటపడుచుండుటకై మహాత్ముడు పంచగని వెళ్లాడు. చాలా ముఖ్యమైనటువంటి రాజకీయ చర్చలు కొద్దిరోజులలో జరుగనున్నాయని తెలుస్తోంది వీలైనపుడల్లా తన మతం ఎంత సవ్యమైందో బాపూజీకి రాజాజీ బాగా నచ్చచెబుతున్నాడు. ఈయన త్వరలోనే యిక్కడనుంచి నల్లికొండకు కుంటున్నారు. జూలై రెండోవారంలో మరికొంతమంది ప్రముఖులు విచ్చేస్తారు. గాంధీజీ తనకు వైస్రాయికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రతులను అందజేసినవారంతా అప్పటికి సమాధానాలు పంపవచ్చు లేదా కొంతమంది ముఖాముఖివచ్చిచెప్పింపవచ్చు. హృదయనాథకుంజ్రూగారు క్రిందటివెలలో మహాత్ముని జుహూలో చూశారు. ఆయన అలహాబాదు చేరటంతోనే ఆయన ఒక పెద్దసమాధానాన్ని పంపుకున్నాట్ట ఈ నాయకులంతా ఎవరెవరు ఎపుడొస్తారో నిర్ధారణగా యింకా తెలియలేదు. కానీ డా॥ జయకరు, రైటు ఆనరబిలు శాస్త్రి, సర్ హోరిమోడి గార్లు మహాత్ముడు ఆరోగ్యం చక్కబడింది, ఇహ మీరు దయచేయవచ్చు అను కబురు వెళ్లటంతోనే రాకటానికి నిర్ధారగానున్నారట. బాపూజీకి అజీర్తి, కొంకి పుకుసల బాధ యింకా తగ్గలేదు. ఇపుడు కొంచెం మెరుగుగా ఉందనుకోండి. ఇక్కడి గనక యింకొన్నాళ్లు మకాం హెచ్చిస్తే యిక్కడి వాతావరణంవల్ల వారి ఆరోగ్యం బాగా నయం గావచ్చునని వైద్యులు అంటున్నారు. దక్షిణాఫ్రికాలో ఉన్నప్పటినుంచి బలకమంటేపట్టువేసుకోవటం ఆయనకు బాగా యిష్టం. ఏజబ్బువచ్చినా ఆయన యిలా మామూలుగా వేసుకొంటూ ఉంటారు. ఇప్పుడు మళ్లీ ఆపట్టు వేసుకొంటున్నారు.

ఛాంగైషేక్‌నుంచిసందేశం?

శ్రీ రాధాకృష్ణ పండితుడు రేపు వస్తున్నాడు మహాత్ముని ప్రొద్దునే చూచి సాయంత్రానికల్లా బొంబాయి వెళ్లిపోతాడు. ఒకటి రెండు రోజులు ఉండకతప్పదని బాపూజీ బ వంతం పెడితే ఆయన మాటకు తిరుగు ఉంటుంది గనకనా ఈ మధ్యనే రాధాకృష్ణ పండితుడు చైనా నుండి వచ్చినాడనే సంగతి అందరికి తెలిసినదే అప్పుడు గాంధీకి అందజేయవలసిందని చాంగైషేకు ఒక సందేశం యిచ్చాడనీ, అది యిపుడాయన మహాత్మునికి అందచేయ నున్నాడనీ అనుకొంటున్నారు. మహాత్ముని మకాంలో విచారిస్తే జవాబు కాదు అని ఎమిశరియైన సమాధానం రాలేదు.

శ్రీ దేవదాసుగాంధి

శ్రీ దేవదాసుగాంధీగారు మొన్న ఆదివారము యిక్కడికి వచ్చారు. కరాచీలో సంపాదకుల సభకోసం ఒకటి రెండు రోజులలో వెడతారు. యు. ప్రె.

సర్. రాధాకృష్ణన్

పూనా, జూలై 5. గాంధిమహాత్ముని చూచుటకు పంచగనీ వెళ్లుచున్న సర్. ఎస్. రాధాకృష్ణన్‌గారు నేటి ఉదయము హైదరాబాదునుండి యిచ్చటికి వచ్చిరి. నేటి సాయంత్రము వారు పంచగనీనుండి యిచ్చటికి తిరిగివచ్చి, నేటిరాత్రి బొంబాయి వెళ్లెదరు. అచ్చటినుండి కాశీ వెళ్లెదరు.

(అ. ప్రె.)

జూరర్లుగా 15 మంది స్త్రీలు

బొంబాయి, జూలై 5. మంగళవారము నాడు ప్రారంభమైన బొంబాయి హైకోర్టు మూడవ క్రిమినల్ సెషన్సులో జూరర్లుగా నియమింపబడిన వారిలో దాదాపు 15 మంది స్త్రీలు కలరు. భారతదేశములో కోర్టుల విచారణ సందర్భమున స్త్రీలు జూరర్లుగా నియమింపబడుట కిదియే ప్రథమము.

అ. ప్రె.

గాంధీజీ

1 వ పేజీ తరువాయి

చేయలేదు. వర్షము కురియుచుండుట చేత, రేపటినుండి ప్రార్థనలకు రావలదని నేటిసాయంకాలము ప్రార్థన సమయమున మహాత్ముడు జనసమూహమును కోరెను.

సర్ రాధాకృష్ణన్ పూనాకు బయలుదేరెను

హైదరాబాదు, జూలై 4: నేటిసాయంత్రము సర్ రాధాకృష్ణన్‌గారు పూనాకు బయలుదేరి వెళ్లిరి. అచ్చటినుండి వారు పంచగనీ వెళ్లి గాంధిమహాత్ముని కలిసికొందురు.

కలకత్తా మేయరు పంచగనీ ప్రయాణము

కలకత్తా, జూలై 4: గాంధిమహాత్ముని చూచుటకై కలకత్తా మేయరు ఆనందీలాల్ పొద్దార్‌గారు జూలై 11 తేదీన పంచగనికి బయలుదేరి వెళ్లెదరు. (అ. ప్రె.)

నోంఫోర్ దీవిలో అమెరికనులు

కమిరిని ఆక్రమించారు

వైదురి సెనిఫిక్, జూలై 4. నైరుతిపెసిఫిక్కు యుద్ధకార్యాలయ ప్రకటన యిలా దుంటోంది

బియాక్ విమానాశ్రయానికి పందమైళ్లు పశ్చిమంగాయుండే నోంఫోర్ దీవిలోని కామిరీవద్ద మిత్రమెట్టసేనలు దిగినవి. జపాన్ శత్రువులం విమానబలాలు దెబ్బ తీస్తూ మెట్టసేనలకు సహాయ్యపడెను. ఈ చర్య జపానువారు నిరీక్షించనందున వారు మన సేనలను ప్రతిఘటించ లేక పోయారు.

మెట్టసేనలు మాఫిన్ విమానాశ్రయం నుండి టోన్స్కీనది వరకు తమ ప్రదేశాన్ని విస్తరించుకొన్నవి మిత్రసేనలు కమిరీని ఆక్రమించు కొన్నతరువాత కోస్తామీదే కొర్నాసారెక్ వరకు వెళ్ళును. నోంఫోర్ ఆక్రమణవల్ల, మిత్రసేనలకు శత్రువేజానికి సమీపముగ ఒకస్థావరం చేకిక్కినది. బియాక్ నోంఫోర్ నుంచి ఫిలిప్పైన్సులపై దెబ్బతీయుటకు సులువుగా నుండును.

గరాపన్ ఆక్రమణ

సైపాన్ ముఖ్యపట్టణమగు గరాపన్‌ను అమెరికనులు ఆక్రమించారు.

బానిన్ దీవిపై బాంబులు

బానిన్ దీవిలోని చిచిజిమా విల్కానో దీవులలోని ఇవోజిమాలను మిత్రసేనలు బాంబుపేళాయి టోకియో రేడియో యీ వార్త ప్రకటించెను.

వైదురి సెనిఫిక్, జూలై 5: నోంఫోరు దీవిలోని కమిరీ విమానాశ్రయానికి తూర్పుగా మిత్రసేనలు శత్రువును నిర్మూలిస్తూ తమ స్థావరములను బలపరుచు కొంటున్నాయి అమెరికను సేనలు యిక్కడనుండి మిగిలిన తతిమ రెండు విమానాశ్రయాలమీదికి వెళ్తున్నాయి. ఆ కొత్త క్షేత్రయోధులగు సైనికులు నోంఫోరులోని అమెరికను సేనలను బలపరచాయి.

రెండవ రంగం

1-వ పేజీ తరువాయి

'నాజీ ప్రతిష్ఠను తేల్చేయుద్ధం'

పాంజెర్ దళాల యుద్ధంలో మార్షల్ రోమ్‌మల్ ఆరితేరిన వాడని ఒకపుడు ప్రతీతి కదా విశేషంగా టాంకుదళాల సహాయం వున్నప్పటికీ నార్మండీ రంగంలో కొద్దికొద్దిగా ఉపయోగించడానికి కారణ మేమైవుంటుందని రాయిటర్ మిలిటరీ విలేఖరి ప్రశ్నిస్తున్నాడు.

ఈ విలేఖరి ఇంకా యిలా వివరిస్తున్నాడు: "రోమెల్ ప్రతిష్ఠనేగాక, నాజీపార్టీ ప్రతిష్ఠను కూడా నార్మండీ యుద్ధం తేల్చివేస్తుంది. ప్రత్యేక స్టార్మ్‌ట్రూప్ దళాలలోనుంచి ఎన్నుకొన్న మెరికలబాంటీ నీకు పాంజెర్ దళాలను జర్మనులు ప్రయోగిస్తున్నారు. స్టార్మ్‌ట్రూప్ దళాధిపతి జనరల్ డీట్రిక్ ప్రస్తుతం రోమెల్‌వద్దనే వున్నాడు. బ్రిటిషు స్థావర (బీచ్‌హెడ్ వద్ద) పార్శ్వాలపైనే రోమెల్ ఇప్పటివరకు దాడి కలిగించాడు. మిత్ర స్థావరం విస్తరించకుండా చేయడమే ఈ దాడిలోని ఉద్దేశం. ఇంతేగాక, మిత్రశ్రేణులలోకి తనసేనలు జొరబడేటట్లు చేయాలని కూడా రోమెల్ యత్నించాడు. భారీ టాంకులను ప్రయోగించి జర్మనుసేనాని విమానాలు లేని కొరతను కొంతవరకు తీర్చుకోగలిగాడనే చెప్పవచ్చు. మాంట్‌గోమెరీ తనశ్రేణులనుపున్నగా నిర్మించుకుంటున్నాడు కాబట్టి, రోమెల్ సక్కజీస్తులను ఎదుర్కొడానికి మిత్రసేనాని ఏ ఎదురెత్తులు వేస్తాడో చూడాలి

పెద్దపెట్టున ఫలితం ఆశించి తేల్చే యుద్ధం చేయవలసిన అగత్యం రాకుండా జర్మనులు తప్పించుకుంటున్నారు వాతావరణ పరిస్థితి బాగుపడితే మిత్రసేనలు ఇక జాప్యం చేయవు.

కేన్ ప్రాధాన్యం

కార్పికెట్‌కు వాయవ్యంగా మూడు మైళ్ల దెబ్బతిన మిత్రసేనలకు ఒక స్థావరం లభ్యమైంది ఇందువల్ల కేన్‌కు ప్రమాదం హెచ్చుతున్నదనే చెప్పవచ్చు. కేన్ నగరాన్ని వదలివేయడమే గనుక సంభవిస్తే, జర్మనులు అయితే బ్రహ్మాండ సంగిలమరొక కీలక స్థానంకోసం దక్షిణదిశగా 20 మైళ్ల వరకు విధిలేక పలాయనం సాగించవలసివుంటుంది. అంతు చేతనే ఇక్కడ నాజీసేనలు తీవ్రప్రతిఘటనను సాగిస్తున్నవి. ఛెర్బోర్గు పశ్చిమకోస్తాలో కూడా శత్రుసేనల ప్రతిఘటన అధికమవుతున్నది. లాపాంచుట్టూవున్న పెద్ద కొండలలో మూడు ఓ మూర్ బ్రిగేడ్ సేనలచేతులలో వున్నవి.

కార్పికెట్ విమానాశ్రయం కోసం, జరుగుతున్న యుద్ధాలలో జర్మన్-కెనడియను టాంకులు సైతం పాల్గొంటున్నవి. కేన్‌కు ఇక ఏర్పడివున్న ప్రమాదాన్ని అరికట్టాలనే జర్మనులు ఇక్కడ విజృంభించి పోరాడుచు జరుగుతున్నది. ఈ టాంకు యుద్ధంపై భావియుద్ధ గమనం చాలావరకు ఆధారపడి వుంటుంది.

వ్యవసాయరాబడికి ఆదాయపు పన్ను

బెంగాల్ కౌన్సిల్ చర్చ

కలకత్తా, జూలై 1, బెంగాలు రాష్ట్ర లెజిస్లేటివు కవున్సిలు (ఎసెంబ్లీలో, బెంగాలురాష్ట్ర వ్యవసాయాదాయపు పన్ను చట్టము చర్చకు వచ్చినది. ఈచిత్తు చట్టమును కాలహరణము లేకుండా త్వరగా పరిశీలించవలసిన ఖజానా సభ్యులను టి. సి. గోస్వామిగారు కోరిరి.

ఈచట్టము ఆమోదింపబడిన యెడల, ఢిల్లీప్రభుత్వంవారు బెంగాలు ప్రభుత్వానికి కొంత ద్రవ్యసహాయము చేయనున్నారు. కనుక యీ ద్రవ్యసహాయమును పొందు నిమిత్తం యీ చట్టమును మనము త్వరగా శాసింపవలసి యున్నది. ఈ చట్టమును అమలుపరచుటకు కొందరు ఉద్యోగులను ప్రత్యేకంగా నియమించవలసి యున్నది.

ఈ చట్టములో ఏవైనా సవరింపవలసినవి ఉంటే త్వరలోనే ఒక సవరణ చట్టము తయారుచేయబడును. ప్రస్తుతం యీ చట్టమునకు సవరణలను ఇప్పుడు ప్రభుత్వము వారు ప్రతిపాదింప దలంచుకోలేదు. అని గోస్వామిగారు చెప్పిరి.

ప్రభుత్వ ప్రతిపక్షపక్షము తరపున హుమయూను కబీరుగారు యీవిధంగా సవరణలను ప్రతిపాదింపరాదని ప్రభుత్వవర్గం నిర్దేశించడం పార్లమెంటు పద్ధతులకు వ్యతిరేకమన్నారు. సభాధ్యక్షుడగు సర్ బి. పి. సింహ రాయగారు లేచి ప్రతిపక్షపక్షమువారు ఏవైనా సవరణలను ప్రతిపాదింప దలంచుకుంటే ప్రతిపాదించవచ్చునన్నారు. ప్రభుత్వవర్గమువారు సవరణలు ప్రతిపాదింపవలసిన సభవారిని కోరినంత మాత్రమున సభా మర్యాదలకు విరుద్ధమేమియులేదు అన్నారు.

అంతట సభవారు ఆ చిత్తుచట్టమును క్లాజు వరుసగా విమర్శించి చర్చింప మొదలుపెట్టిరి.

కాశ్మీరు మహారాజు గాయపడలేదు

శ్రీనగర్, జూలై 4: కాశ్మీరు మహారాజుగారు ఇంగ్లండులో గాయపడినారను వదంతులు నిజములుకావు అని కాశ్మీర ప్రభుత్వంవారు ప్రకటించారు. మహారాజుగారు సంపూర్ణారోగ్యంతో వున్నట్టు నిన్ననే వారివద్దనుంచి వార్త వచ్చినది.

విజయలక్ష్మి పండిట్

అలహాబాదు, జూలై 4. శరీరమందు అస్వస్థతవల్ల శ్రీమతి విజయలక్ష్మిపండిట్ బెంగాలు పర్యటనను విరమించుకొనవచ్చును.

సంగ్రహ వార్తలు

మహ్మద్ ప్రవక్త జీవితమును ప్రదర్శించుటకు ఫిల్ము తీయబడుతున్నదనే వదంతి నిరాధారమని అమెరికా సీలిం ఉత్పత్తిదార్ల సంఘము ఇండియా ప్రభుత్వానికి దెలిపినది.

* * *

బొంబాయి ప్రేలుడు ప్రమాదంలో నష్టపడ్డవారికి నష్టపరిహారమును సిఫార్సుచేసే కమిటీ ప్రగమసభ బొంబాయియందు ఒకటి రెండు రోజులలో జరుగును.

* * *

దీర్ఘప్రయాణాలను రైళ్లు మున్నగు బండ్లలోగాక తేమ మోటారుబండ్లలోనే నిర్వహిస్తూ అనవసరముగా పెట్రోలును వ్యయపరచేవారికి పెట్రోలు రేషను తగ్గించి వేయబడునని బొంబాయి ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

* * *

కలకత్తాకు 20 మైళ్ల దూరమున గల ఉలుచేరియాలో గత శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో యిప్పటికి మొత్తంమీద 64 మంది చనిపోయినట్లు తెలుస్తున్నది.

* * *

పంజాబురాష్ట్రంనుండి బయటికి పంపరాదని నిషేధింపబడిన దూదిబట్టలు కొందరు వర్తకులు తపాలా బండిద్వారా పంపుతున్నారనియు అలాచేయరాదనియు పంజాబు ప్రభుత్వం హెచ్చరిస్తున్నది.

* * *

తన జనాభాసంఖ్యను నిర్ణయించుకొనే హక్కు బర్మాప్రభుత్వానికికలదని సిమ్లాలో గత మాసమున జరిగిన ఇండో బర్మా ఇవిక్రమణ సభలో బర్మాప్రభుత్వం సూచించినట్లు తెలుస్తున్నది యుద్ధానంతరం బర్మాకు వెళ్లదలచే భారతీయులు ఆ దేశపు పౌరత్వం సంపాదించుకోవాలని బర్మాప్రభుత్వం గావించిన సూచనలలో ఒకటైయున్నది. ఈవిషయాలు నిర్ణయించుటానికి మళ్లా ఈ నెలలో 2 సభలు జరుగునని తెలుస్తున్నది.

* * *

బాహోరునందలి వ్యాయశాస్త్ర గ్రంథాల ప్రచురణకర్తలు సభచేసి ఇకపై ఇండియా ప్రభుత్వంగావించిన కాగితాల మితవ్యయకంట్రోలు ఉత్తరువును ఖండించ

వెస్టరన్ యిండియా

లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, సతారా.

1943 సం॥న కంపెనీ సర్వతోముఖాభివృద్ధి

సర్వసభ్యసమావేశమున చైర్మనుగారి ప్రసంగము

వెస్టరన్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ 1942 వ సంవత్సరమునన్న 1943 సం॥న 50% వ్యాపారము అధికముగచేసినది. 1943 సం॥తో పోల్చిచూచిన 1948 సం. పూర్తిజేసిన నూతన వ్యాపారము ఇంచుమించు 38 లక్షలెక్కువగ నున్నది. సతారాలో జరిగిన కంపెనీయొక్క 30వ సాధారణ సర్వసభ్యసమావేశమున కంపెనీచైర్మను శ్రీ యల్. యం. ఆప్టే బి. ఎ. యల్. యల్. బి. గారు కంపెనీ షేరు హోల్డరులను సంబోధించి చేసిన ఉపన్యాసములో ఈ విషయమును ప్రస్తావించిరి.

కంపెనీ మానేజరగు శ్రీ కె. వై. జోషీ గారు సమావేశమును గురించిన నోటీసును చదివిన పిమ్మట చైర్మనగు ఆప్టేగారు 1943 సం॥న కంపెనీయొక్క వ్యాపారమును గురించి ప్రసంగించిరి.

కంపెనీ పట్టాదార్లయొక్క మాజీ డైరెక్టరగు శ్రీ యన్. జి. దివేకర్, యల్. యల్. బి. కంపెనీ సలహా సంఘ సభ్యులు బి. జి. గిల్డించి, బి. ఎ. గార్ల మరణములకు సంతాపము వెలిబుచ్చి చైర్మనుగా రింకను ఇట్లు ప్రస్తావించిరి:

4-6-1944 తేదీ మన కంపెనీ అధ్యక్షులగు శ్రీ అన్నాసాహెబ్ చిరములె గారి 81 వ జన్మ దినము. ఆ సందర్భమున ఆనాడు ఇచ్చట పెద్ద ఉత్సవము చేయబడినదని తెల్పి సంతసించుచున్నాను. చిరములె గారి త్యాగమునుగూర్చి గాని, ఈ సంస్థకు ఆనాదినండియు వారు చేసిన సేవనుగూర్చి గాని నేను చెప్పవలసినది లేదు. నేడును వారి సహాయము కంపెనీకి లభించుచుండుట కంపెనీ అదృష్టము. కంపెనీ డైరెక్టరులు, ఏజంట్లు, ఆఫీసును కలిసి పెద్దఎత్తున వారి జన్మదినోత్సవము జరుపనిశ్చయించుకొనుట సముచితము శ్రీ దాదాసాహెబ్ మల్వంకర్ గారి అధ్యక్షతనీ యుత్సవము వైభవముగ జరిగినది. అట్టి ఉత్తమ తరుణము అధ్యక్షులకు ఆయురారోగ్యములు ప్రసాదింపగోర నెంతయు తగియున్నది.

ఇక సాంవత్సరిక నివేదికను, లెక్కలను గురించి. 1943 వ సం॥లో రు 1, 88, 97, 427 లకు నూతన వ్యాపారము ప్రవేశపెట్టబడినది. ప్రీమియములు చెల్లించి పూర్తిజేసిన వ్యాపారము రు. 1,14,78,028 లు. ఇదిగాక కుటుంబ పింఛను పద్ధతిక్రింద ఒక పట్టా జారీచేయబడినది. ఈ పట్టాకు సాలీనా ప్రీమియము రు 171-8-0 లు, ఆన్యుయిటీ రు 240 లు గతవర్షము పూర్తిజేసిన వ్యాపారము 1942 వ సం॥న పూర్తిజేసిన వ్యాపారము కన్న రు. 38 లక్షలు ఎక్కువ ఉన్నది.

ఈ యుద్ధ సమయమున భీమా వ్యాపారము బాగుగా అభివృద్ధి అయినది. దాదాపు ప్రతి భీమాకంపెనీయును మంచి వ్యాపార ఫలితములను చూపించియున్నది. మన కంపెనీమటుకు మన కంపెనీయు గత సాలున కోటిరూపాయలపైన నూతన వ్యాపారము చూపించినది. ఇది అద్భుతమగు విజయము. దక్కను దేశమందలి ఈ ప్రథమసంస్థయందు ప్రజలు కెట్టి నమ్మకమున్నదియు ఈ ఒక్క విషయమే ఋజువు చేయుచున్నది. డైరెక్టరులందరు సంతుష్టులైనారు; రాబోవు సంవత్సరములకు ఇట్టి యభివృద్ధినే నిలబెట్టునని విశ్వసించుచున్నారు. కాబట్టి నేను మీ అందరి సహాయమును, సహకారమును కోరుచున్నాను.

ప్రస్తావన సాలునకు ఇన్సూరెన్సులు పోను కంపెనికి మొత్తము రు 33,15,164 ల ప్రీమియము ఆదాయము కలిగినది రాబడి పన్ను మినహాయించగా మిగిలిన వడ్డీ, అద్దెలు, కంపెనీ పెట్టుబడులమీద కట్టిన వడ్డీల ఆదాయం మొత్తం రు 6,21,745 లు. ఖర్చు లన్నింటికిని ఏర్పాటుచేసిన పిమ్మటను, తొమ్మిదవ వాల్యూయేషనులో ట్రాన్సుఫరుచేసిన మొత్తము ఫలితముగను కంపెనీ జీవిత భీమానిధికి రు. 22,20,261 లు కలుపగలిగినది. భీమానిధి ఈ విధముగ రూ. 1,85,14,292 లకు పెరిగినది. ప్రస్తుత మహాయుద్ధము కారణముగ కలిగిన ఒడుదుడుకు పరిస్థితులను గమనించిన ఇది అవశ్యము సంతృప్తి చెందదగిన అభివృద్ధిగనే పరిగణింపగలము.

కంపెనీ పెట్టుబడుల స్థితికూడ చాల సంతృప్తికరముగ నున్నది. ది 31-12-43 న కంపెనీ పెట్టుబడుల మార్కెటు విలువ రు 1,98,07,565 లు. వీటి కొన్న విలువ రు 1,76,32,182 లు బాలెన్స్ షీటులో చూపబడి యున్నది. కొన్న విలువమీద ఇప్పటి విలువ మంచి పెరుగుదల చూపుచున్నది. ఇదికూడ కంపెనీ ఆర్థికస్థితిని బలపరచును. ఏమన, ఈ పెరుగుదలను లెక్కలలో జమచూపుట కంపెనీ ఆచారము కాదు. కంపెనీజీవిత భీమాసధిపైన సికరపు సగటు రాబడి 1942 సం॥న 3.94, ఈ సంవత్సరము 3.43 కొత్తపెట్టుబడులపైన కడ్డీరేట్లు తక్కువయగుటచేతను, రాబడిపన్ను హెచ్చుటచేతను ఈ రాబడి తగ్గినది అయినను కొత్త చట్టమందలి కట్టుబాట్లనుసరించియే సౌష్టవమైన పెట్టుబడులపై మంచిరాబడి సంపాదించుటకు డైరెక్టర్లు ప్రయత్నించుచున్నారు. కాని ప్రస్తుత యుద్ధపరిస్థితులలో రాబడి పన్నురేట్లు చాల హెచ్చింపబడినవి ఇట్టి అత్యధికపురేట్లు కొనసు ఇన్సూరెన్సు కంపెనీలకు నష్టము కలిగించునని తెలిసికొని, రాబడి పన్నును, సూపర్ టాక్సును కలిపి రూపాయికి ఈపన్నుకు 63 దమ్మిడీల గొప్ప పరిమితి నేర్పరచినారు. అయినను యీ రేటు కూడా భారమైనదే. ఇందును చాల, అనగా కనీసము రు 1 కి 45 దమ్మిడీలవరకైనను తగ్గించవలెను ఇట్టి పదుపాయమును సంపాదించుటకు జీవితభీమాఆఫీసుల సంఘముద్వారా ప్రయత్నములు జరుగుచున్నవి.

1943 సంవత్సరమున ఆయవ్యయము దమాయిషా 22.7. క్రితము సంవత్సరమున 21 10 ఉండినది. వ్యాపారపు నాణ్యతను గమనించుచు ఖర్చు లు తగు పరిమితిలో ఉండురీతినే వ్యాపారమును సంపాదించుటకు మనము తగు శ్రద్ధ వహించుచున్నామని ఇందువలన వ్యక్తమగును. అయినను నూతన వ్యాపారము అసాధారణముగ హెచ్చినపుడు తప్పని సరిగ ఖర్చులును కొంచెము హెచ్చును.

ప్రస్తావన సాలునకు కంపెనీ కాలదోషపు పట్టాల దామాయిషాయును ఎప్పటివలె తక్కువగనేయున్నది. ఇది కంపెనీ న్యాయముగ గర్వింపగల విషయము. తమపట్టాలనులలోనుంచుకొనుటయొక్కయు కాలదోషము పట్టిన పట్టాలను పునరుద్ధరించుకొనుటయొక్కయు అవసరమును పట్టాదారులకు నచ్చజెప్పుటలో కంపెనీ ఎంత శ్రద్ధ వహించుచున్నదియు ఇందువలన స్పష్టపడుచున్నది.

1942 వ సంవత్సరాంతపు కంపెనీ యొక్క 9 వ వాల్యుయేషను మన ఆక్చుఅరీయు, మన కంపెనీ మానేజరు నగు కె. వై. జోషి బి ఏ, ఎ. ఐ ఎ. గారి చే చేయబడినది మన వ్యాపారము పెరిగినను, ఇప్పటి పరిస్థితులు ననుసరించి, కొత్త రాబడి ఎక్కువ వడ్డీ వచ్చునట్లు పెట్టుబడిచేయ వీలులేనిదియును, ఇందుచే ఇకముందు పెట్టుబడులపై తగినంత రాబడి తెచ్చుట నిజముగా కష్టమగునియు అందరికిని తెలియును. అందుచే ముందు జాగ్రత్తగ ఈ వాల్యుయేషనంతటను వడ్డీరేటు 3½% చొప్పునే తీసికొనబడినది. ఇది కంపెనీ ఆర్థికస్థితిని బలపరచుటకు తోడ్పడినది ఈ విధముగా కంపెనీ దూరదృష్టిగల పద్ధతి నవలంబించినదని చెప్పవలెను. ఇకబోనసు డిక్లరేషను లనిన, ఒక కంపెనీ సుస్థితిని నిర్ణయించుటకు అది మొదటి గుర్తనిగాని అదియే గుర్తనిగాని చెప్ప వలనుపడదు. పట్టా మొత్తములను గురించి కంపెనీకిగల బాధ్యతలకు సౌష్టవమైన పద్ధతిమీద తగు ఏర్పాటు చేయబడియున్నదా యనదియే అసలు గమనించవలసిన విషయము. ఈ సూత్రము ననుసరించి కఠినమగు పద్ధతిపైన వ్యాల్యుయేషను చేసి లాభసహిత యావజ్జీవిత భీమాపట్టా పైన 1000 కి 10 చొ॥ నను, ఇతరములను లాభరహిత పట్టా పైన 1000 కి 8 చొ॥ నను నింపిల్ రివర్షనరీ బోనసును కంపెనీ డిక్లేరుచేసినది. ఈ యుద్ధ సమయములో కొన్ని కంపెనీలు బోనసులు డిక్లేరు చేయుటను వాయిదా వేసినవి. లేదా నామకు కొద్ది బోనసులు డిక్లేరు చేసినవి. ఇది గమనించిన ఈ సందర్భమున మనము చెప్పుకొనదగిన రీతిగనే చేసినాము. మన కంపెనీ సర్వతోముఖాభివృద్ధిని గూర్చియు, సౌష్టవమగు ఆర్థికస్థితిని గూర్చియు మనము గర్వపడవలెను.

ఈ కంపెనీ యొక్క ఉపసంస్థ యగు యునైటెడ్ వెస్టరన్ బాంక్, లిమిటెడ్, సతారా, యొక్క ఆడిటెడు బాలన్సుషీటు లాభనష్టములలెక్క, ఆడిటర్ల రిపోర్టు ది 31-12-1943 తో అంతమగు వ్యవధికి, ఈ కంపెనీ, లెక్కలతో బాటు చేర్చబడి యున్నవని కూడ మీరు చూచియుందురు. ఈ బ్యాంకు ఈ సంవత్సరము తన షేరుహోల్డరులకు 5% డివిడెండు డిక్లేరు చేసినదని తెల్ప సంతసించుచున్నాను. ఈ కంపెనీయొక్కయు, బ్యాంకుయొక్కయు పాలుసరి నివేదిక, లెక్కలనుబట్టి అవి ఎట్లు సంతృప్తికరముగా పనిచేయుచున్నదియు మీకు స్పష్టపడగలదు ప్రత్యేకముగా మన కంపెనీ అన్నివిధముల అభివృద్ధి చెందుచు కొద్దిగానన్న మొదటిరకపు దేశీయ జీవిత భీమా కంపెనీలలో గౌరవస్థానమును సంపాదించినది

బొంబాయి పట్టణమందలి విశాలమగు కంపెనీ స్వంతభవనము, కంపెనీ పేరుప్రతిష్టల నినుమడించినది. కంపెనీ విశేషమగు ప్రచారముపొంది, ప్రజాబాహుళ్యముయొక్క నమ్మకమును యెక్కువగా పొందినది కాబట్టి వీలయినంతవరకు వివిధ రాష్ట్ర పట్టణములలోను కంపెనీ స్వంతభవనములుండవలసినదిగా తలపెట్టబడినది.

కంపెనీ వ్యాపారమును పెద్ద యెత్తున విస్తరింపజేయుటకు మార్గము లరయుచున్నది. ఇందుకు ప్రత్యేకించి ప్రతి రాష్ట్రీయ కేంద్రమునను బ్రాంచి ఆఫీసులు స్థాపింపవలెను. కంపెనీ ఏజంట్లు అగ్రనైజరులకు సహాయపడి, వారిని ఉత్సాహపరచి వారి వ్యాపారము అభివృద్ధిచేయుటకును, పట్టాదార్లకు, డాక్టర్లకు తదితరులకు నిరాలస్యముగ పనలు జరుగుటకును యివి అవసరము. సమర్థులైన అగ్రనైజరులను నియమించి వారి పురోవృద్ధికి నిశ్చితమగు నేర్పాట్లుచేసి వారి ద్వారా వారి రాష్ట్రములలో మన వ్యాపారము విస్తరింపజేయుటయు మన కంపెనీ ప్రత్యేక పద్ధతిగా అవలంబించియున్నాము. ఇందు లోబాటు దేశమున కొన్ని కొన్ని భాగములను తీసికొని వాటియందు వ్యాపారమును అభివృద్ధిచేయుటకును కంపెనీ ప్రయత్నించుచున్నది. ఈ విధముగా గతవర్షము హైదరాబాదు సంస్థానమున కృషిచేయబడినాము. ఇంతవరకు కలిగిన ఫలితమును బట్టి ఈప్రాంతములోను ఇతరప్రాంతములలోను కూడ ఇట్టిప్రయత్నములు సఫలము కాగలవని తలచెదను. అంతేకాక, మీ అందరి సానుభూతియు, తోడ్పాటునుఅవసరము. అవి మాకు నిరంతరము లభింపగలవని విశ్వసించుచున్నాను.

జీవితభీమా భోగమునకుగాక జీవితావసరమున కని ఇప్పుడు సర్వత్రను రింపబడినది. ఈయుద్ధపు దినములలో జీవితభీమా ఇకను అవసరమైనది. పెట్టుబడి దృష్టిపైనను ఇది చాల లాభకరము, ఏమన ఇతర సెక్యూరిటీలవలె దీని విలువ మారుచుండదు ఈ ప్రత్యేక ప్రయోజనములను గమనించి పట్టాదారులును, భీమాచేయవలసినవారును తమవంతగ భీమాచేసి తమ జీవితములపరక్షణమును తమ నిలవధనములకు భద్రమును, నిశ్చయమునను పెట్టుబడియు నేర్పరచుకొందురని యాశించెదను.

చిరములె ఇన్సూరెన్సు ఇన్స్టిట్యూటును పేరున ఒక సంస్థను స్థాపింపదలచినాము. విద్య మొదలగు తగిన యోగ్యతలు గల యువకులకు భీమాశాస్త్రమునను, వ్యాపారమునను, శిక్షణమిచ్చి వారిని అన్నివిధముల ఉపయోగకరముగను, జీవితభీమా ఆఫీసు నిర్వహణమున ప్రవీణులుగను చేయుట ఈ సంస్థ పనియై యుండును. ఈ తలపెట్టిన స్కీము ఈ సంవత్సరాంతములో వెలువడునని యాశించెదను.

కంపెనీ ఎట్లు అభివృద్ధి యగుచున్నదో నేను మీకు సంగ్రహముగ తెల్పియున్నాను. కంపెనీ డైరెక్టరులు, ఏజంట్లు, అధికారులు, ఉద్యోగులు ఇంకను మంచి ఫలితములను తెచ్చుటకు ప్రయత్నించుచున్నారు. కంపెనీ ఇంతవరకు అభివృద్ధి పొందినదనిన ఆ గౌరవమునకు పాత్రులు ముఖ్యముగా కంపెనీ మానేజరు, అధికారులు, బ్రాంచి అధికారులు, ఉద్యోగులు, ఫీల్డ్ ఏజంట్లు, అగ్రనైజరులు ఏజంట్లు, కంపెనీయొక్క రాష్ట్రీయ సలహాసంఘ సభ్యులు, కంపెనీ మేలుకోరు తదితరులనని నేను విరమించుటకు పూర్వము తెల్ప గోరుచున్నాను. డైరెక్టర్ల తరపున వీరందరికిని వందనము లర్పించుచున్నాను. వారి నిరంతర సహకార, సహాయములతో కంపెనీ ఇంకను అధికముగ అభివృద్ధి చెందగలదని విశ్వసించుచున్నాను.

1943-వ సంవత్సరాంతపు కంపెనీ డైరెక్టర్ల రిపోర్టు, ఆడిటెడు అకౌంట్లు వై. ఆర్. పట్వర్ధన్ గారు ప్రతిపాదించగా, డి. ఆర్. చిటేల్ గారు బలపరచగా, షేరు హోల్డరులచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. 1943 వ సం॥కు షేరుహోల్డరులకు పన్ను మినహా 10% చొప్పున డివిడెండు డిక్లేరుచేయబడెను. శ్రీ ఎస్. పి. గోఖేల్, దివాన్ బహదూర్ యం. డి. ముత్త, డా॥ ఆర్. హెచ్. భడ్‌కంకార్ గారు రారోవు మూడు సంవత్సరములకు షేరుహోల్డరుల డైరెక్టరులుగ ఎన్నుకొనబడిరి. అధ్యక్షులకు వందనము లర్పించిన తరువాత సమావేశము ముగిసెను.

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"వివలైన్ హైరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు యంతనెరసినా సరే, అమాంతంగా నల్లగా మెరసినలాదువట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లనే వాడుటకు సిఫారుచేయబడినది. రంగుచేయడం మాని వెయ్యండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,

286, చైనాబజారుగోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి.

ఏలూరు హైస్కూలు

500 మంది విద్యార్థులకు నిరాకరణము

ఏలూరులో బాలురకు ఒకే హైస్కూలు వున్నది. ఆ హైస్కూలు మునిసిపాల్టీవారి యాజమాన్యమున నడుపబడుచున్నది. స్కూలు బిల్డింగులు షుమారు ఒక వెయ్యి విద్యార్థులు చదువుకొనుటకు మాత్రమే సరిపోవును. ఈ సంవత్సరము షుమారు అయిదు వందలమంది విద్యార్థులు యితర గ్రామములనుండి అన్ని తరగతులలోను చదువుటకై ఈ వూరుకు వచ్చియున్నారు. బిల్డింగులు చాలకపోవుటచేత, స్కూలు అధికారులు చాలమందికి ప్రవేశములేదని త్రిప్పివేయుచున్నారు. ఏలూరుకు చుట్టుపట్ల గ్రామములలో యింకొక హైస్కూలు లేదు కనక మునిసిపాల్టీవారు యీ హైస్కూలు వృద్ధిచేయుటకు పూనుకొని, క్రొత్తగా వచ్చిన విద్యార్థుల నందరను చేర్చుకొనటకు వీలనుట్లుగా, తాత్కాలికపు ఏర్పాటులైనా చేయవలసియుండును.

తెనాలి కో-ఆపరేటివ్ పాలసంఘం

కార్యవర్గ సమావేశము

తెనాలి, జులై 3: తెనాలి మిల్కు సొసైటీ కార్యవర్గ సమావేశము శ్రీ నన్నపనేని వెంకటరావుగారి అధ్యక్షతను జరిగి సదరు మిల్కు సొసైటికి శ్రీ మోటుపల్లి బాబురావుగారిని నూతనాధ్యక్షులుగను, శ్రీనన్నపనేని సోమయ్య చౌదరి గారిని ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకొనుచు తీర్మానించారు. సదరు సొసైటీ తాలూకు కామన్ సుడ్ ఘదుమండి కస్తూరిబాయి నిధికిని, వీదలకును విరాళమివ్వబడెను.

సత్యార్థ ప్రకాశిక

తెలుగు అనువాదం

తెనాలి, జులై 3: తెనాలి ఆర్యసమాజ మందిరంలో పండిత మదనమోహన విద్యాధర్, పండిత గోపదేవ్ గార్లు సత్యార్థప్రకాశిక తెలుగులో అనువాదం ప్రారంభించారు. చాలాభాగం పూర్తిగావచ్చినది.

దానధార

పిప్పరవాస్తవ్యులు భూస్వామి శ్రీతుమ్మనపల్లి మంగయ్యగారు మరణించిరి. వారికుమార్లు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు సోదరులు 12 వ దినమున ఈ దినమున విరాళాలిచ్చారు. కస్తూరిబాయి నిధికి రు 5 పిప్పర్రు ఆలయానికి యకరంభూమి, పిప్పర సత్రానికి అర యకరం, పాఠశాలలకు గ్రంథాలయానికి రు 75, ఆర్యవైశ్యసంఘానికి రు 116 దేశబంధు పత్రికి రు 25, భారతీయ వైశ్య, మాతృసేవ పత్రికలకు రెండు రు 50, ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారక సంఘానికి రు 25, నరసాపురం లిడోహోటళ్లకు రు 116, తణుకు బాల స్త్రీ సమాజానికి రు 58, తణుకు రామకృష్ణమిషన్ హోంకు, రు 58, ఒక మెమోరియల్ పబ్లికు బిల్డింగుకుగాను 2000, యింకా 8000 ల దానములున్నూ చేశారు.

చెరుకుపల్లి బట్టవర్తకుల సంఘం

చిరుత్రోలు, జులై 2: చెరుకుపల్లి క్లాత్ మర్చంటు అసోసియేషన్ వారు శ్రీ చుండూరు వెంకట నరసింహారావుగారి అధ్యక్షత క్రింద సమావేశమై నూతన కార్యవర్గమును యెన్నుకొనిరి.

అధ్యక్షులు: శ్రీ చుండూరు వెంకట నరసింహారావుగారు, కార్యదర్శి శ్రీ తూనుగుంట్ల సత్యనారాయణగారు, శ్రీ గొల్లపూడి కోటయ్య, ఆలపాటి అంజయ్య, బైపాని రామకోటయ్యగార్లను కార్యవర్గ సభ్యులుగాను యెన్నుకొనిరి.

పంచదార లేదు

భీమవరంలో పదిరోజులుగా పంచదార అమ్మటము మానివేసినారు. పంచదార దొరకక ప్రజలు అగస్థలు పడుతున్నారు.

ఆర్యవైశ్య విద్యార్థివసతి గృహవార్షికోత్సవము

నర్సరావుపేట స్థానిక ఆర్యవైశ్య విద్యార్థి వసతిగృహ పంచమ వార్షికోత్సవము గడచిన శనివారము శ్రీ పట్టాభిరామస్వామివారి ఆలయ ఆవరణయందు మూర్తి సత్యనారాయణ గుప్తగారి అధ్యక్షతక్రింద జరుపబడెను.

కార్యదర్శి తమనివేదికను చదివినమ్మట, సభను ప్రారంభించుచూ శ్రీ నూనెకృష్ణమూర్తిగారు వసతిగృహమందు వసించు విద్యార్థులనుగురించియు, ఆర్యవైశ్యసంఘము ప్రస్తుతము విద్యాక్షేత్రమునందు మిగుల వెనుకబడియున్నదనియు మొదలగు విషయములను తెలిపిరి. శ్రీ మాజేటి పూర్ణచంద్రరావు, నాగసరపు సుబ్బారాయుడు శ్రేష్టి మొదలగువారు ఆర్యవైశ్యవిద్యార్థులు అభివృద్ధిపొందు సూచన లనేకములు తెలిపిరి.

ఆయుర్వేద ప్రచారము

కవిరాజ యం. కె. ముఖర్జీగారి ఆంధ్రదేశ సంచారము

తెనాలి, జులై 3: అఖిలభారత ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు కవిరాజ యం. కె ముఖర్జీగారు ఆంధ్రదేశ సంచార సందర్భంలో తెనాలికి వచ్చినప్పుడు ఈ క్రిందివిధంగా తమ సందేశాన్ని మూనిలేఖిని ద్వారా తెలియజేశారు.

ఆయుర్వేద వైద్యము యుద్ధానంతరము ప్రత్యేక హక్కులుగలిగి యితర సంబంధములేక సంపూర్ణ స్వాతంత్ర్యముతో వుండగలదు. యే దేశమునందుగూడ ప్రభుత్వము యొక్క ప్రోత్సాహము లేని దే ప్రాచీన దేశీయవైద్య మభివృద్ధి పొందియుండలేదు దీనికి తార్కాణముగా యిదివరకున్న ప్రభుత్వము ఆయుర్వేద వైద్యమునకు ఎట్టి అభిమానము చూపియుండలేదు. ఆయుర్వేద వైద్యంనిమయంలో గట్టి ప్రచారము గావించుచున్న ఆంధ్రరాష్ట్రము యావద్భారత దేశానికి మార్గదర్శి గాగలదు ఆంధ్రదేశములో రాబోవు డిశంబరు నెలలో జరుగనున్న 33 వ యావద్భారత ఆయుర్వేద మహాసభలో ఆయుర్వేద శాస్త్రమును గురించియు, దాని రక్షణను గురించి యు ప్రజాసామాన్యానికి ఆయుర్వేదము చేయుచున్న అమూల్యమగు సేవనుగురించియు, యీ యుద్ధపు దినాలలో వైద్యసహాయము సరిగా లేక ప్రజానీకము పడు బాధలనుగురించి చర్చించబడును. భారతదేశములో 100 కి 90 మంది ఆయుర్వేద వైద్యపద్ధతిద్వారా సేవ జేయబడి కాపాడబడినని ప్రభుత్వంవారి లెఖ్ఖలప్రకారం తెలియుచున్నది. కావున ఆయుర్వేద వైద్యాభిమానులందరు సదరు మహాసభ సందర్భంలో తమ అమూల్యమగు సలహాల నొసంగుడని విన్నవించుచున్నాను.

రాడికల్ డిమోక్రాటిక్ పార్టీ

గుంటూరుజిల్లాసభకు ఏర్పాట్లు

తెనాలి, జులై 3: ఈ నెల 14, 15 తేదీలలో తెనాలిలో జరుగనున్న గుంటూరు జిల్లా రాడికల్ డిమోక్రాటిక్ మహాసభ ప్రయత్నములు చురుకుగా జరుగుచున్నవి. రాష్ట్ర సంఘమునుండి నాయకులు వచ్చి ఏర్పాట్లలో పాల్గొనుచున్నారు. టపుకోర్యదర్శి సూరి, జిల్లా అగ్రనైజరు బి. విసుబ్బారావుగార్లు విరాళాలు ప్రోగుచేయుచున్నారు.

ఆర్. డి. పి. ప్రచారం

చినరావూరు, జులై 3: తెనాలి పట్టణ రాడికల్ డిమోక్రాటిక్ పార్టీవారి యాజమాన్యమున మువ్వా వీరారెడ్డిగారి అధ్యక్షతనను తెనాలి చినరావూరు గ్రామంలో బహిరంగసభ జరిగింది. పార్టీ ఆదర్శాలను గురించి రాధాకృష్ణమూర్తి, పి. వి. సుబ్బారావుగార్లు మాట్లాడారు. తెనాలి టవున్ పార్టీ కార్యదర్శి సూరిగారు అభివందనాలర్పించారు.

ఉపాధ్యాయ సంఘం

నర్సరావుపేట: కడచిన శనివారమున శ్రీ వేమూరి రామచంద్రశాస్త్రి మునిసిపల్ కమీషనరుగారి అధ్యక్షతక్రింద స్థానికమునిసిపలు ఎలిమెంటరీ పాఠశాలల వుపాధ్యాయులు సమావేశమై వుపాధ్యాయ సంఘము నొకదానిని స్థాపించి, యీ సంఘమునకు శ్రీ చిల్లరిగ హనుమంతరావు, రాయసం వెంకటసుబ్బయ్యగార్లు అధ్యక్ష కార్యదర్శులుగా యెన్నుకొనబడిరి.

గుంటూరు యల్. వి. ఆర్. క్లబ్

యల్. వి. ఆర్. అండు క్లబ్ ఎన్నికలలో ఈ క్రిందివారు ఎన్నుకోబడ్డారు. మాజేటి హనుమంతరావుగారు అధ్యక్షులు, అన్నమరాజు కృష్ణరావు కార్యదర్శి, డా॥ వి. యస్. రావు సహాయ కార్యదర్శి.

అల్పాహారవిందు

క్రొత్తగా జిల్లా మునసబ్‌గా నియమింపబడ్డ జనాబు అబ్దుల్ రహమాన్ గారికి 1 వ తేదీ గుంటూరు న్యాయవాది సంఘమువారు తేనీటి విందొసంగిరి.

గుంటూరు స్త్రీలకళాశాల

గుంటూరు, జులై 4: లేడీ హోపు స్త్రీల కళాశాలకు యిప్పటివరకు విద్యార్థినులనుండి 60 దరఖాస్తులు వచ్చాయి. విద్యార్థినులకు వసతిగృహపు ఏర్పాట్లు చురుగ్గ జరుగుచున్నవి.

ప్రిన్సిపాలు శ్రీమతి సరోజిని దేవిగారు చార్జీ తీసుకొన్నప్పటినుండి చురుకుగా పనిచేయుచున్నారు.

ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు

శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు విషజ్వరముచే బాధపడుచున్నారు. యిప్పుడు కొంచెం నయముగానున్నారు.

ఇందుకూరి సుబ్బరాజు గారి మరణం

పశ్చిమగోదావరిజిల్లాకు తీరనిలోటు

కేలంగినుంచి శ్రీ వడింపల్లి తిరుపతిరాజుగారు యిలా ప్రకటించుచున్నారు:

సుప్రసిద్ధ దేశభక్తులు గత 15 సంవత్సరములనుంచి మాజిల్లాలో ముఖ్యంగా మా తణుకు తాలూకాలో కాంగ్రెసుసంఘములో ప్రధాన స్థానము నలంకరించి తమ దేశభక్తిని వెల్లడించుచు గత 1942 ఆగస్టు నుంచి ప్రభుత్వ నిర్బంధములోవున్న నా ప్రియమిత్రుని మరణవార్త నేటి పత్రికలో పిడుగులాగున కనిపించింది. ఈ వార్త వినిడుకు ఖసముద్రములో మునగని పశ్చిమగోదావరి జిల్లావాసి యుండడు. వారు నిర్బంధంలో వుండగానే వారి తండ్రిగారు మరణించినప్పటికి పెరోలు యివ్వలేదు. దుఃఖసముద్రములో మునిగిన భార్య, బిడ్డలు, సోదరులు, తల్లి, యితర బంధువులకు యిదే నా సానుభూతి.

కీ॥ శే॥ నవాబుయార్ జంగు బహద్దూర్

బందరులో సంతాపము

జులై 3: నిన్నటిరోజున రాజకీయ పేటలోని దుకాణములన్నియు మూసివేయబడి కీ॥ శే॥ యార్ జంగు బహద్దూర్ గారి గౌరవార్థము హరతాళము జరిగెను. సాయంకాలము ఊరేగింపు జరిగిన తర్వాత జిన్నాచౌకులో బహిరంగసభ శ్రీయుత వి. నారాయణగారి అధ్యక్షతను జరిగెను. ముస్లిములు, హిందువులు షుమారు 500 మంది హాజరైరి. యార్ జంగుగారి జీవితాశయముల గురించి ఉపన్యాసములు జరిగిన తరువాత నవాబ్ యార్ జంగ్ గారి మరణమునకను, జిల్లాబోర్డు ఎడ్యుకేషనల్ ఆఫీసరుగారైన షెరీఫ్ నూరుద్దీన్ సాహెబు బహద్దూర్ గారి జ్యేష్ఠపుత్రుని మరణమునకూ సభవారు చింతిలుచూ వారి కుటుంబములకు సానుభూతి తెల్పిరి. (స్వ వి.)

నిడదవోలులో సభ

నిడదవోలు, జులై 1: నిన్న స్థానిక మహమ్మదీయులు జమ్మామసీదులో, అలీ జనాబ్, మౌల్వీ ఖాజీసయ్యదు హజరత్ షా సాహెబు ఉమాంగారి అధ్యక్షతను సమావేశమై, సంస్థానముల ముస్లిం లీగు అధ్యక్షులు నవాబ్ బహదూర్ యార్ జంగ్ బహదూర్ గారి అకాలమరణమునకు విచారించుచూ ప్రార్థనలుసలిపి వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని తీర్మానించిరి.

కీ॥ శే॥ మంచికంటి సాంబశివరావు గారు

నర్సరావుపేట బెంచిమేజిస్ట్రేటు, హానరరీ జయిలు విజిటరును, కంట్రాక్టరు నైన శ్రీ మంచికంటి సాంబశివరావుగారు కొలదిదినముల నుండియు రుగ్మతతో నుండి నిన్న 2వ తేదీ రాత్రి తమ 80 యేట మరణించిరని తెలుపుటకు మిగుల విచారించుచున్నాను.

లింగమల్లు శీనయ్యగారు

గుంటూరు, జులై 3: గుంటూరటవును హాలు క్లబ్ వారి కీ॥ శే॥ లింగమల్లు వెంకట రంగయ్యగారి పుత్రులు శ్రీయుత శీనయ్య చెట్టిగారు 1 వ తేదీ దివంగతులైనందువల్ల ఈ దినము వారి జ్ఞాపకార్థము క్లబ్ మూయబడెను.

వర్ధంతి ఉత్సవం

రాజమహేంద్రవరము, జులై 2: డెప్యూటి కలెక్టరుగా పింఛను తీసికొని, నిమ్నజాతుల అభివృద్ధికి పాటుపడిన కీ॥ శే॥ రావు సాహేబు తలారి గోపాలరావు నాయుడుగారి వర్ధంతి ఉత్సవం నిన్న సాయంకాలము, విక్రమ హాలులో ఉయ్యూరు కుమార రాజాగారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరిగెను.

పలువురు ప్రముఖులు సభలో ఉపన్యసించిరి.

'వడ్డె స్త్రీలు విధిగా రెవికలు ధరించాలి'

హోసపేట, జులై 2:—ఈ తాలూకా వడ్డు గ్రామమునందలి వడ్డెవారు మత్తిగాళ్లి రాఘవేంద్రాచార్యులుగారి అధ్యక్షతక్రింద సమావేశమై వడ్డె స్త్రీలందరూ విధిగా రెవికలను తొడుక్కోవాలని హెచ్చరించుచూ తీర్మానించిరి

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన మరతులపై ఏజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,

చీఫ్ ఏజంట్లు,

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

సేలం.

Tel : Address "Starlo" Estd 1923.

మంచి మెరుపు! ఉత్తమతరగతి!! చౌక ధరలు!!!

ఇండియన్ "స్టార్లో" వజ్రములు

(రిజిష్టర్డు)

బోకువ్యాపారస్థులకు, చిల్లరవర్తకులకు, బంగారుపనివారికి దివ్యమగు అవకాశము.

	నైజా			రేట్లు		
¼ అండ్ 1	నైజు	100	రాళ్లు	45	0	0

రాజమండ్రి, జూలై 4:

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. గారి కేసు ఆగస్టు 2 వ వారములో శెషన్స్ కోర్టులో విచారణకు వచ్చునని తెలియుచున్నది సరియగు తేది ఇంకా నిర్ణయముకాలేదు.

శ్రీ॥ శే॥ యేకా దండయ్య పంతులుగారు

గుంటూరు. జూలై 4: నిన్న సాయంకాలము అరండేల్ పేటలో తమ స్వగృహములో యేకా దండయ్య పంతులుగారు స్వర్గస్థులయ్యారు. వారికి 75 సంవత్సరములు.

మదరాసు వీధులకు తారు

ప్రభుత్వానికి కార్పొరేషన్ విజ్ఞప్తి

మదరాసు, జూలై 5: మదరాసు కార్పొరేషను ప్రత్యేకసభ మేయరు డా॥ నియముల్లా గారి అధ్యక్షతన నిన్న సాయంకాలం జరిగినపుడు వాడక యెక్కువయినందున ఆస్ఫాల్టు వరదలవలన చెడిన నగరవీధులను మరమ్మత్తుచేయుటకు తారు, సిమెంటు యిప్పించమని ప్రభుత్వంవారిని కోరుచు ఒక తీర్మానం గావించబడెను.

కె॥ వెంకటస్వామి నాయుడుగారు తీర్మానమును బలపరచుచు, మాంటుతో డనంటి పెద్దరోడ్లు బాగావుంచి, గోవిందప్పనాయకు వీధివంటి చిన్నవీధులు అశ్రద్ధ చేసిరనియు, గోతులేర్పడి ప్రజలు పడిపోతున్నారనియు చెప్పిరి.

గద్దె రంగయ్యనాయుడుగారు తారు రోడ్లకన్న ఆస్ఫాల్టురోడ్లువేయుట మంచిదని, రైలువారి ప్రకటనవలె రోడ్లమీద నడపరాదు; ప్రమాదమని కార్పొరేషను వారు అడ్వర్టయిజుమెంటు చేయుట మంచిదని ఎం. ఎస్. సుబ్రహ్మణ్యంగారనిరి. కార్పొరేషను పేదవారి సౌకర్యములు చూడక గొప్పవారి సౌకర్యములే చూస్తున్నదని డా॥ యు. కృష్ణారావు, సెల్వపతిశెట్టి, చక్రయ్యశెట్టి గార్లు అనిరి.

పుల్లారెడ్డి కమిషనగారు వెవలిపోయిన వెంటనే యీ తీర్మానం ప్రతిపాదించుట వారి పరిపాలన విమర్శించినట్లవునని దామోదరం నాయుడుగారనే గద్దె రంగయ్యనాయుడుగారు ఆక్షేపించి, పుల్లారెడ్డిగారి పేరు యీ సందర్భమున పలుకుట అనుచితమనిరి.

మరికొందరు మాట్లాడినమ్మట కమిషనరు షి. నాయిగారు బదులు చెప్పుచు, ప్రభుత్వంవారు యిచ్చగలిగినంత తారు యిచ్చుటకు ప్రయత్నించుచున్నామనియు, సాలీనా రూ 1500 టన్నులు కార్పొరేషనకి కావలసియుండ 1944 లో 300 టన్నులే లభించిందనియు చెప్పిరి. రోడులోల్లు 25 ఉండాలి, యిపుడు 8 మాత్రం గలవు. 43-44 లో రూ 9 ల. రోడు మరమ్మత్తుకి ఖర్చు చేసినా బరీదు తెక్కువగుట వలన 1/4 వంతు పని మాత్రం జరిగిందని నుడిరి. ప్రభుత్వానికి తాము ఘట్టిగ నన్నపం పయుదుమనిరి. తీర్మానం అంగీకరించబడెను

కీ॥ శే॥ సర్ పి. సి. రాయిగారికై సంతాపం

మదరాసు కార్పొరేషను సాధారణ సమావేశమునందు నిన్న సాయంకాలం కీ॥ శే॥ సర్ పి. సి. రాయిగారి మరణమునకై విచారం తెల్పుచు తీర్మానింపబడిన పిమ్మట, వారి గౌరవార్థం సభ నిలుపు చేయబడెను.

ప్రమాద మరణం

రామసామిపిళ్లై అను టెక్స్టయిలు కమిషనరు ఆఫీసు బస్సుతో ఆదివారం గిండీస్టేషను వద్ద మిలిటరీలారీ క్రిందపడి, ఆస్పత్రిలోచేరి మంగళవారం చనిపోయెను.

ఆడయారు కళాక్షేత్ర

పై సంస్థ యాజమాన్యమున రేపు 6 వ తేదీ సాయంత్రం 6-30 ఆడయారులో యీ క్రింది వారిచే సంగీత ప్రదర్శనం జరుపబడును. శ్రీ యం. సుబ్బరామ భాగవతరు (గాత్రం) శ్రీ మధుర సుబ్రహ్మణ్య అయ్యరు (ఫిడేలు) శ్రీ ఈశ్వరయ్యరు (మృదంగం).

యువతి అగుపడదు

జార్జిటవునులో పెరుమాలు కోవిలవీధి యందున్న తణికాచలం పిళ్లగారు, అని వాహితయగు తన 16 సం॥ కుమార్తె 300 రూపాయల నగలు, రెండు పట్టుచీరలతో గూడ 30 వ తేదీనుండి అగుపడలేదని పోలీసుకి ఫిర్యాదుచేసెను. ఆ వీధిలోనే యుండినవారు పెళ్లిచయను దామోదరను అనువాడు ఎత్తుకపోయినట్లు అనుమానం సూచింపగ పోలీసువారు వారిద్దరికోసం వెతుకుతున్నారు.

కడుపునొప్పి ఆత్మహత్య

చూళయిలో జయలక్ష్మి అను 22 సం॥ స్త్రీ కడుపునొప్పిచే పదేండ్లనుండి బాధపడుచు భరించలేక రాత్రి ఎవ్వరు చూడకుండ కిరసనాయిలు పోసుకొని నిప్పంటించుకొనెను. అత్తగారులేచి మంటలు చూచి అందరిని పిలువగా ఎవరో నీళ్లుపోసి ఆర్పిరి. తరువాత ఆస్పత్రిలో చనిపోయే ముందర తానే ఆ పనిచేసెనని ఎవ్వరు బాధ్యులుకారని చెప్పెను.

ఉపనిషత్స్వామిగారు

శ్రీ ఉపనిషత్స్వామిగారు (శంకరమఠం మచిలీపట్నం) 23 వ తేదీనుండి శ్రీ రామకృష్ణ మఠమునందు తెలుగులో ఉపన్యాసము లొసంగుచున్నారు. వారు త్యాగరాయనగరంలో తిరుమలి వీధి 14 నెంబరు యింటియందు సెప్టెంబరు 12-డోవారం వరకు నుండి, చాతుర్మాస్యం అక్కడనే గడిపెదరు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యా నిబంధన

చాలామంది పిల్లలను చేర్చుకొనడంలేదు

బెజవాడ, జూలై 5:—ఆంధ్ర న్యూసు స్వీసు మేనేజింగు డైరెక్టరగు చల్లపాటి రంగారావుగారి కిట్లు వ్రాయుచున్నారు.

స్థానిక విద్యాశాలలందు విద్యార్థులను చేర్చుకొను విషయములో పరిమితి నియమము కట్టుదిట్టముగా అనుసరించవలెనని విద్యాశాఖాధికారులు ఉత్తర్వు చేయుటవల్ల ఇచట విద్యాశాలలందు విద్యార్థులను చేర్చించుటకు స్థలావకాశము లేదనుచున్నారు. ఇది పిల్లల తల్లిదండ్రులకును, ప్రజలకందరకును చాలా గురవర్థము కల్పించుచున్నది. కనుక యీ కఠినమైయగు నిబంధనను సడలించి ఉదారభావమును చూపవలసినదని కృష్ణా జిల్లా ఎడ్యుకేషనలు ఆఫీసరు గారికిని మద్రాసురాష్ట్ర విద్యాశాఖా డైరెక్టరు గారికిని విన్నవించుకొనుచున్నాము.

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితృ మహాసభ

కోటంరాజు రామారావుగారు అధ్యక్షులు

రాజమండ్రి, జూలై 5: ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులైన పాలకోడేటి నూర్యప్రకాశరావుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

ఈ మహాసభ జూలై 16 తేదీ ఆదివారం రాజమండ్రిలో హిందూ సమాజ భవనమందు జరుగును. లక్నోలోని శేషనలు హెరాల్డు పత్రికా సంపాదకులగు కోటంరాజు రామారావుగారు యీ సభకు అధ్యక్షత వహిస్తారు. సభను శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు ప్రారంభించెదరు. సభకు వచ్చెడి ప్రతినిధులకు ఉచితముగానే మైసరస్ హిందూహోటలులో భోజనమున్నూ నాగవరపు బుచ్చిఅబ్బాయి సత్రములో బసయున్నూ ఏర్పాటు చేయబడుచున్నవి. ఆంధ్రమండలములోని పత్రికా రచయితలందరును విచ్చేయప్రార్థితులు.

నేనుగుప్తాగారి మరణమునకైసానుభూతి

మచిలీపట్నం, జూలై 3: మచిలీపట్నంలోని సేవనలుపర్వీసు లీగువారిసభ ఆంధ్రకేసరి పత్రికాధిపతులగు పి. లక్ష్మీపతి శాస్త్రిగారి అధ్యక్షతను జరిగెను.

యునైటెడ్ ప్రస్ వార్తా ప్రచారక సంఘ మద్రాసు శాఖకు సంపాదకులైన ననేనుగుప్తాగారు మరణించినందుకై యీ సభవారు తమ సంతాపము నెరింగించుచు తీర్మానంచేసిరి.

గవర్నమెంటు ఉద్యోగులైనవారు ఇండియను మెడికలు అసోసియేషనులో సభ్యులుగా నుండరాదని మద్రాసు ప్రభుత్వము జారీచేసిన ఉత్తరువును అధిక్షేపిస్తు యీసభవారు తీర్మానంచేశారు.

కాగితాల కంట్రోలు విషయంలో ఖర్చు తగ్గింపునిమిత్తమై ప్రభుత్వమువారు జారీచేసిన ఉత్తరువును అమలుపరచక నిలిపియుంచవలెనని వరొక తీర్మానంచేయబడెను.

సంపాదకుల సభ

కరాచీలో జరుగు సంపాదకసభా స్థాయిసంఘ సమావేశానికి మదరాసు ప్రతినిధులెవరు వెళ్లదలచుకోలేదని తెలియుచున్నది.

ఇండో కమర్షలు బ్యాంకు

1944 జూను 30 తో అంతమయ్యే అర్ధసంవత్సరమునకు యీబ్యాంకునకు రూ 2,22,635-12-9 లాభం వచ్చింది. ఖర్చులన్నిపోను నిలవ నిధి కలుపుకుంటే మిగులు రూ 2,27,776-15-10 గలదు.

యం.యు.సి. హాకీ

మదరాసు, జూలై 5:—యం. యు. సి. హాకీపందెముల కడపటి పోటీ నిన్నసాయంత్రం ఖాల్సాజట్టుకును, స్పెన్సర్సుజట్టుకును జరిగెను. ఖాల్సాజట్టు 4-1 గోలులతో పైచేయిగానుండి యింకా కొన్ని నిమిషములలో ఆట సమాప్తంకావలసియున్నపుడు మరియన్ అను స్పెన్సర్సుజట్టు ఆటకౌనకి ఖాల్సాకు చెందిన సంటోక్ సింగుకు కొట్లాటజరగగా ఉభయకక్షులు కలియబడి ఒకరినొకరు కొట్టుకొన్నారు. తత్ఫలితంగా యిద్దరు స్పెన్సర్సుజట్టు ఆటకౌంట్రను చికిత్సకై జనరలు ఆసుపత్రి చేర్పవలసివచ్చెను. యం. యు. సి. ఉపసంఘంవారు ఆటస్థలితం గూర్చి ఏవిధమైన నిర్ణయానికి రానందున బహుమతులు యివ్వబడలేదు.

దూదుమూ జలపాత విద్యుదుత్పత్తి

(1-వ పేజీ తరువాయి)

ఒడంబడికలు గావించుకొనదలచి సంప్రదింపులు జరిపినది. జరుపుకొంటో ఒడంబడిక సంతృప్తికరంగా జరిగింది. ఒరిస్సా ప్రభుత్వం జబాబుకై మదరాసు ప్రభుత్వంవారు ఎదురు చూస్తున్నారు. మాచఖండు నది నీటిపై హక్కులు ఒరిస్సా ప్రభుత్వానికి గూడ గలవు గావున వారితో ఒక ఒడంబడిక అవసరమయి యున్నది. జరుపూరు సంస్థానంతో ఒడంబడిక, న్యాయశాస్త్రాలు సంప్రదించిన మీదటే ఎట్టి ఆక్షేపణ లేనట్లుగ గావింపబడినదని తెలియుచున్నది.

ఒరిస్సా ప్రభుత్వ ప్రకటన

కటకం, జూలై 3: దూదుమా (మాచ్ ఖండు) జలపాతమునుండి విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయుటకయి మైసూరుసంస్థానంతో మద్రాసు ప్రభుత్వమువారొక ఒడంబడికను వ్రాసికొనిరి. కాని, యీ ఒడంబడికను గూర్చి తమకేమి యు తెలియదని ఒరిస్సా ప్రభుత్వము వెల్లడించుచున్నది.

ఒరిస్సాప్రభుత్వం, మద్రాసు ప్రభుత్వం జయపూరు మహారాజాగారు ఆయన దివానుగారు కలిసి మద్రాసులో సంప్రతింపులు జరుపుచున్నారని యిరువురూ ఒరిస్సా ప్రభుత్వం ప్రకటించెను. కాని ఒరిస్సాప్రభుత్వం ఇంతవరకు ఎవ్విధమైన మరతులకు ఒడంబడి యుండలేదు.

ఇండియాచట్టం

(1-వ పేజీ తరువాయి)

యమీ ఆయన సెలవు మీద వెళ్లగలడు. అందుచేత వైస్రాయి లేక సర్వసైన్యాధిపతి పనివుండి పిలిపించినపుడు (ఇంగ్లండులో లేక ఇండియా సమీపంలోని మరొక తావులో) ఆ కాలం ఆయన సెలవుగా పరిగణింపబడరాదు. ప్రస్తుతం నిర్ణయించడమైనది.

"సంప్రదింపులకై వైస్రాయి సర్వసైన్యాధిపతులు వెళ్లినపుడు వారిస్థానానికి ఇకమీద తాత్కాలికగా వైస్రాయి తాత్కాలిక సర్వసైన్యాధిపతులు నియామకం అవసరంలేకుండా కూడా నిబంధనలలో సవరింపు జరిగింది. వారు సెలవుపై వెళ్లినపుడు మాత్రం తాత్కాలిక అధికారులను ఆస్థానానికు నియోగించడం జరుగుతుంది."

మదరాసు ధరలు

మదరాసు, జూలై 5:

వీరువెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్తా సిద్ధంగుడు) గ్రామ్రతరకం పెసినవన్ డిటో ఆఫీసువెం 75-0-0 76-0-0 వేరువెనగకాయ (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి పెక్కుటరకం 168-0-0 ఎక్సుపెల్లర్ పేల్ బాక్సులో బస్తా 171/- పెంకాయకాయ 38 పౌనుగలదాన్ 1 కి 18-10-9 కొబ్బరికాయలు (ఏలేశ్వరం రకం) 1100 కి 130-0-0. 150 0-0: రెండో రకం కొరతాదేశి 95-0-0 105-0-0: అమదమము (మిల్ దిలెవరి) ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 11 వ రకం 204-0-0

చక్కెర: కాప్సూరు 46 0-9. 49-2-9

బంగారు, వెండి: పవరను 1 కి (బిల్లరరర) 51-4-0 పెట్టాణంగారు తులం 74-12-0: పీనువెండి తులము 100 కి (రెవ) 132-0-0 తులంవెండి 1 కి 1-6 0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం.

మదరాసు నూలుధరలు: మధురమిల్లులు

నెం. 20½ కోరా	10 పౌ॥	13-14-0
నెం. 40 కామదేను	..	22-12-0
నెం. 40 సోమసుందర	..	22-12-0
నెం. 60 కాట్సిన్	5-పౌ	21-2-0

మదరాసు రేడియో

జూలై 6 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 టి. ఆర్. పాపా(ఫిడేలు) మ॥ 1-0 రా॥ 7-10 పి. ఏ. పెరియనాయకి. 1,40; 2-30 రికార్డులు. సా॥ 5-30; రా॥ 10-0 రాజా వైద్యనాథన్. 8-0 కే. యస్. రామనారాయణ అయ్యర్. 8-45 సంగీతంలో సాహిత్య ప్రాధాన్యం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులోవార్తలు. సా॥ 7-0 నేటి విశేషము. (జే. బ్రహ్మానందంచే తెలుగు ప్రసంగం.) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 9-20 కే. యస్. కృష్ణన్.

జూలై 7 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 జయలక్ష్మి జగన్నాథన్. మ॥ 1-0 రేడియో మహిళామండలి. 1-40; 2-30 రికార్డులు. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-30; రా॥ 8-0 ఆర్. రామానుజయ్యంగారు (వీణ) 7-10; రా॥ 10-0 యం. షణ్ముగసుందరం, 9.45 ప్రపంచ వ్యవహారాలు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులోవార్తలు. సా॥ 6-40 రసతరంగిని. 7-0 వాద్యసంగీతం. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 9-30 దక్షిణాంతరి చరిత్ర యం. సూర్యనారాయణశాస్త్రిచే తెలుగులోపన్యాసం.

అద్వితీయమగు శక్తిగలిగిన అద్భుత వ్యక్తి

భారతదేశముయొక్క అత్యుత్తమ జ్యోతిషుడు, తాంత్రికయోగి

అరవపార్టి రాజుగారిచే మిక్కిలి ప్రశంసనందినవారు.

రాజజ్యోతిష, జ్యోతిష శిరోమణి, పండిత రామేశ చం. భట్టాచార్య,
జ్యోతిషాచార్య, యం. ఆర్. ఎ. యస్. (లండన్).

అంతర్జాతీయవిఖ్యాతులును, ప్రపంచప్రసిద్ధమైన అఖిలభారత జ్యోతిష, ఖగోళశాస్త్ర సంఘముయొక్క అధ్యక్షులునగు వీరు ప్రస్తుతము కలకత్తాలో ఉంటున్నారు. నమ్మకము తగ్గిపోయిన ఆధునికప్రపంచమును, ఆధునికశాస్త్రజ్ఞులనబడెడివారిని, తాంత్రికవైదికవిద్యలలో పూర్ణప్రవేశముగల వీరిప్రజ్ఞ దిగ్భ్రమ చెందించినది.

జ్యోతిషశాస్త్రమునను ఖగోళశాస్త్రమునను వీరి ప్రత్యేకకృషికిని స్వతంత్రపరిశోధనలకును కొద్ది సంవత్సరములక్రితము అఖిలభారత పండిత మహామండలివారు ఒక బహిరంగసభలో వీరికి జ్యోతిష శిరోమణియను బిరుదు ప్రసాదించిరి. సామ్రాజ్యమునను, తాంత్రికవిద్యలందును వీరి లెక్కలు భారతదేశమున అపూర్వమైనవి, అనన్యసాధ్యమైనవి.

జ్యోతిషమునను మంత్రశాస్త్రవిద్యలందును తమ అద్భుతగణితములు అరవజార్జి సార్వభౌముని చేతను, అష్టాదశప్రముఖ సంస్థానాధీశులచేతను ఎక్కువగా ప్రశంసింపబడిన వారు భారతదేశమున వీరొక్కరే.

జ్యోతిషద్వారా రవిష్యతును చెప్పుటలో వీరికిగల శక్తి, దుష్టగ్రహబలమును రూపుమాపు వీరి అద్భుతమంత్రవిధానము, వ్యవహార చిక్కులలో జయము కలుగజేయు



వీరిశక్తి, అసాధ్యమగు వ్యాధులను (క్షయ, ఉబ్బసము, మూలశంక, అతిమూత్రము, ఇంద్రియవ్యాధులు, కష్టతరమైన మానసికవ్యాధులు, మూర్ఛ, అపస్మారము, అన్నిరకముల స్త్రీలవ్యాధులు వంధ్యత్వము, దాదాకరమగు ఋతువ్యాధులు మొదలగునవి) నయము చేయుటలో వీరిప్రభావము జగద్విదితము.

ఇండియాలో అనేక సంస్థానాధీశులు, హైకోర్టుజడ్జీలు, డివిజన్లకమిషనర్లు, అడ్వకేటు జనరలులు, నవాబులు, రాజులు, మహారాజులు మొదలగువారును, ఇంకను అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, చైనా, జపాన్, మలయా, సింగపూర్ మొదలగు చోట్ల నుండి విద్వాంసులు లనేకులు వీరి అద్భుతశక్తికి ప్రశంసాపత్రముల నిచ్చియున్నారు.

వేలకొలది వచ్చియున్న అభిప్రాయములలో కొన్ని:

అల్వార్ మహారాజాగారు:-"పండిట్ జీయొక్క అతిమానుషశక్తికి నే నచ్చెరువందుచున్నాను." త్రిపురసంస్థానపు 6 వ డవగర్ మహారాణీ సాహెబు:-"ఆయన కవచములశక్తి, మంత్రశక్తి నన్ను ఆశ్చర్యపరచుచున్నవి. ఆయన నిశ్చయముగా అద్భుతశక్తికలవారు." గౌ॥ సర్ మన్మథనాథముఖర్జీ, కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయాధికారి:-"శ్రీరమేశచంద్రగారి అద్భుతశక్తి తెలివిగలేటలు, ఒక గొప్పతంత్రీనుంచి ఒక గొప్పపుత్రునకు సంక్రమించినవి మాత్రమే కావలెను." సర్ మన్మథనాథ్ రాయ్ చౌదరిగారు, శాంతోష్ మహారాజా, బెంగాల్ లెజిస్లేటివు కౌన్సిల్ మాజీ అధ్యక్షులు:-"నాపుత్రుని చూచి నాభవిష్యత్తును గురించి వీరు చెప్పినది అక్షరాల జరిగినది. వీరు నిజముగా అసాధారణశక్తిగల జ్యోతిషులు." గౌ॥ శ్రీ బి. కె. రాయిగారు, ఒరిస్సా అడ్వకేటు జనరలు:- "నాదంక ఒకమారు చూచిన మాత్రముననే నామనోభావములను తెల్ప దొడగిరి. నాకూతురు వివాహముగురించియు, నా కుమారునికి జరుగబోయెడి యొక అపాయముగురించియు వీరు అద్భుతముగా జోస్యము చెప్పిరి. ఇది తరువాత అక్షరాల నిజమయ్యెను. వీరు నిజముగా మానుషాతీతమగు శక్తికలవారు." గౌ॥ రాజప్రసన్న దేవరాయ్ కోట్‌గారు, బెంగాల్ ప్రభుత్వపు మంత్రి:-పండిట్ జీ అద్భుతగణితము, తంత్రశక్తి నన్ను నేరమార్లు అద్భుతపరచినవి. ఆయన శాస్త్రములలో ఆయన అద్వితీయుడు." గౌ॥ జస్టిసు రావుసాహెబ్ సూర్యమణిదాస్‌గారు, కీన్‌జర్ సంస్థానపు హైకోర్టుజడ్జి:-"చనిపోయిన నా పుత్రునకు పండిట్ జీ తిరిగి ప్రాణదానము చేసినారు. ఇంత గొప్పమంత్రశాస్త్రవేత్తలను నేను నాజీవితములో చూడలేదు." మహామహోపాధ్యాయ పండిత హరిదాస్ సిద్ధాంత బగీస్‌గారు, సుప్రసిద్ధ పండితులు, భారతసంస్కారకోవిదులు:- శ్రీమాన్ రమేశచంద్రులు వయస్సున్న పిన్నకాయయ్యను అసాధారణబుద్ధిశాలురు, జ్యోతిషశాస్త్రమునను, ఖగోళశాస్త్రమునను అతిమానుషాతీతమగు శక్తికలవారు." జె. ఎ. లారెన్సుగారు, ఒసాకా, జపాన్:-"నీకవచము నాకు మంచి ఫలితము లిచ్చుచుండెడిది. నేను దీనిని ధరింప మొదలుపెట్టినప్పటినుంచియు నాకుటుంబమున ఆందరును క్రొత్తజీవితమును పొందదొడగిరి." ఆంధ్రేజెంట్‌గారు, 2723, పాప్యులర్ అవెన్యూ, చికాగో, ఇలియొనిస్, సంగా॥ అమెరికా:-"నేను మీప్రత్యేక ధనదకాయత్తును ధరించుచున్నాను. ఇంతవరకు నాఅదృష్టము పూర్వముకన్న చాల మెరుగుగా ఉన్నది." కె. రుచ్‌పాల్‌గారు, షాంగే, చైనా:-"మీరు భవిష్యత్తునుగురించి వ్రాసియిచ్చినదంతయు, అతిఆశ్చర్యకరముగ జరుగుచున్నవి." ఇజాక్ ముమిఎటియాగారు, గవర్నమెంటుగుమాస్తా, రర్జుమాదారు, దేశచాంగ్, పదమటిఆఫ్రికా:- "నేను మీవద్దనుంచి తెప్పించుకొనిన తాయెత్తులు నాకు అద్భుతముగా తోడ్పడుచున్నవి." బి. జి. ఫెర్నాండోగారు, ప్రొబేటర్ యస్.సి., నోటరి పబ్లిక్, కొలంబో, సిలోను. మీకవచములనుంచి నాకు అద్భుతఫలితములు కలిగినవి, గత 20 సంవత్సరములనుంచి దాదాపు ప్రతిసంవత్సరమును నేను మీతో సంపర్కము కలిగి దాదాపు రు 3000 లు వెచ్చించియున్నాను." కాప్టెన్ ఆర్. పి. భనోట్‌గారు, C/o ADMIN COMDT., మైమన్‌సింగ్:-నేను ది 25-3-1944 న మీ రెండు తాయెత్తులు ధరింప మొదలుపెట్టిన రెండునెలల లోపున నాచెడ్డరోజులు మంచిరోజులుగా మారినవి. జ్యోతిషములో మీరు నిజముగా అద్భుత మాంత్రికులు. నేను మీసమాజసభ్యుడనైనందుకు గర్వించుచున్నాను." ది 23-5-1944 న తమయభిప్రాయమును నిచ్చినవారిలో ఇంకను పీఠికించినవారు కొందరు.

గౌ॥ సర్ సి. చూడవరనాయక్, కె. టి., ప్రీవీకౌన్సిలుమెంబరు. గౌ॥ యస్. సి. మిశ్ర, యం,ఎ; బి.యల్.గారు, బెంగాల్ లెజిస్లేటివు కౌన్సిలు అధ్యక్షులు, చౌదరి మొహెంహోసైన్ (లాల్‌మియ) గారు, యం.యల్.సి , బి. యఆ. రాయ్‌చౌదరిగారు, యం.ఏ. (కాంటాబ్) బార్-ఎట్-లా, కలకత్తా కార్పొరేషను డిప్యూటీ మేయరు, ఖాన్‌బహదూర్ కె. యం. హసన్‌గారు, సి.ఐ.యి; ఇ.ఐ, రైల్వే డిప్యూటీ జనరల్‌మానేజరు, కాప్టెన్ పి.సి. సెన్, యం.బి; ఓ.యం.ఎస్; మెడికల్ రిక్రూటింగ్ ఆఫీసరు, రాయ్‌పూరు, సి.పి; కాప్టెన్ పి.యస్.పి. ఉనీవాలాలాగారు, బొంబాయి. యి.ఎ. అరాకీగారు, యం. ఎ. (కాంటాబ్). జె.పి; ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు, కలకత్తా, గౌ॥ పి.యఆ. రాయ్‌చౌదరిగారు, బి.ఎ. స్పెయిన్ వైస్‌కన్సల్, కుమార్ సి. సింఘరాయ్‌గారు, లాయ్‌సింఘ, పాట్నాసంస్థానము, హిందోల్‌మహారాజ్‌కుమారు, బార్కిమిడి రాజాబహదర్ మొదలగువారు వీరు వీరి అద్భుత జ్యోతిషమునుగురించియు, మంత్రశక్తులనుగురించియు స్వయముగా అనుభవము పొందియున్నారు. ఆశలన్నియు వదులుకొన్నవారందరును పండిట్ జీయొక్క జ్యోతిషప్రభావాన్ని పరీక్షించి చూడవలసినదిగా గోరబడుచున్నారు.

3 అద్భుతమైన తాయిత్తులు (గ్యారంటీ.) గుణంలేనిచో—డబ్బు వాపసు.

ధరవ కవచం లేక రోత్సుచైల్డు తాయెత్తు

దీనిని ధరించినవారు కొద్దిశ్రమలో అధికధనాన్ని ఆర్జించెగలరు. ఎప్పుడైనా, దేన్నిగురించైనా తలచుకున్నంతమాత్రాన, అది నిరాలస్యంగా చేకూరుకుంది. లక్ష్మీదేవి వారి యింట్లోనే చిరస్థాయిగావుండి, పుత్రసంతానం, సంపద, దీర్ఘాయువు, పేరుప్రతిష్ఠలు చేకూర్చును, దరిద్రుడ్డికూడ (తంత్రములో వ్రాసియున్న ప్రకారము) రాజువలె ధనవంతుని జేయును. వెల రు 7-10. ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కలిగించగల ప్రభావంగలది రు 29-11-0. అన్నివిధములైన అదృష్టమునకు, సంపరకు ప్రతికుటుంబీకుడును, లేదా వ్యాపారస్తుడును ఐన తాయత్తును ఉంచుకొనవలెను.

బగలముఖి కవచం

ఈ కవచప్రభావంవల్ల దీనిని ధరించినవారు ఉద్యోగంలో, అభివృద్ధి, అధికారుల ప్రాపకము పొందగలరు. ఇది మీశత్రువులను జయించుటకు రోధ్రమును. అంతేగాక దీనిని ధరించినవారు ఎన్ని వ్యాజ్యములలోనైనను గెల్చొందుదురు. ఇది అన్నిప్రమాదములకు, అపాయములకు రక్షణ. వెల రు 9-2-0. ప్రత్యేకపుది. శీఘ్రప్రయోజనాన్ని కలిగించేది రు 34-2-0 (వావాల్ కేసును గెలిచిన వావాల్‌కుమార్ యీకవచాన్ని ధరించిరి.

వశీకరణ (మోహినీ) కవచం

దీనిని ధరించినచో అందరు చెప్పుచేతులలో నుందురు. వెల రు 11-8-0. ప్రత్యేకపుది. సత్వర ప్రయోజనకారి రు 34-2-0.

ALL INDIA ASTROLOGICAL & ASTRONOMICAL SOCIETY (Regd.)
(Estd. 1907 A. D)
(The biggest and most reliable & Oldest Astrological Society with magnificent Library in India and the Far East).

HEAD OFFICE:—105, (A.P.) Grey Street, "Basanta Nivas" (Sri Sri Nabagraha and Kali Temple) Calcutta. Phone B. B. 3685. BRANCH OFFICE:—47, Dharamtola Street, (Wellington Sq. Junction) Calcutta, Phone Cal. 5742. LONDON OFFICE:—Mr. M. A. Curtis 7-A, Westway, Raynes Park.

సంప్రదించవలెను: { హెడ్ ఆఫీసు: ఉ. 8-30 నుంచి 11-30 గంటల వరకు. బ్రాంచి: సా. 5-30 నుంచి 7-30 గంటల వరకు.

మాట తాంబూలం ఇంగ్లీషులో సరిగా హెడ్ ఆఫీసుకే వ్రాయవలెను.

మరి:—మా భాగ్యాలు, పండితులీయాలు చేస్తు, అడెమ్ బాగా సమయంకండి. లేకపోతే మీరు మోసపోవచ్చు. మా తాయెత్తులు చేస్తు, మాప్రకటనలు భాగ అనుసరించుచున్నారు. ఈ బనములైన ఫిర్యాదులు బళేవముగా మాకు వస్తున్నవి. డబ్బులు, డబ్బు పర్సెంటాలన్నియు మరాదారి హెడ్ ఆఫీసుకే పంపవలెను.

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

రక్షను ప్రబోధంకోసం, ప్రచారానికి యోగ్యంగా ఉపయోగించుకొని చేసిన రైతు సాహిత్య సృష్టివల్లనే రైతులోకానికి చైతన్యం కలుగుతుంది. అందుకే....

గుంటూరు సీమ రైతు సంఘము

రైతు

హరికథ — బుర్రకథ

ఊళ్లకు పోటీలుపెట్టి వ్రాయించి అందు ఉత్తమకథలను ప్రచురించింది.

పుస్తకములు కావలసినవారు ప్రజాగ్రంథమాల, గోవాడ P.O. (Via) తెనాలికి వ్రాయండి.

హరికథ 0—8—0, పోస్టేజి వేరు. బుర్రకథ 0—8—0. వి. పి. లు లేవు.

బైసికిలు 'తాత'



ఈ దృఢమైన హింద్ సైకిలుకు ఒక తాత వుండేవాడు.

శతాబ్దానికి తక్కువగా పూర్వము సైకిలు తొక్కటం కష్టంగానూ, నెమ్మదిగానూ వుండేది. మరమ్మతులు అవసరమవుతూ వుండేది—తరచుగా!

ఇప్పుడు భారతీయప్రజలకు భారతదేశమునందు చేయబడు హింద్ సైకిళ్లు గ్యారంటీగా వేగప్రయాణాన్ని సులభముగా నియ్యగలవు. 'తాత'కు మల్లేకాకుండా హింద్ సైకిళ్లు ముఖ్యంగా నమ్మదగినవి.

హింద్ సైకిళ్లు భారతీయ గవర్నమెంటు చేతను, భారతీయసైనికులచేతను వుపయోగింపబడుతూ శ్లాఘించబడుచున్నవి.

హింద్ సైకిల్స్

HIND CYCLES LIMITED BOMBAY

హింద్ సైకిల్స్ లిమిటెడ్, 250 వస్లి, బొంబాయి.

మేనేజింగ్ ఎజంట్లు —మెస్సర్స్ ఓర్లా బ్రదర్స్ లిమిటెడ్,
మద్రాసు ప్రెసిడెన్సీ వ్యవహార సౌకర్యములకు సోల్‌ఏజంట్లు:—దిలక్సు ట్రేడింగ్ కంపెనీ,
11 బ్రాడ్వే మద్రాసు; 44 అల్లిబుల్‌స్ట్రీట్, తిరుచునాపల్లి (హెడ్ ఆఫీసు.)

Cigarettes IN TINS OF 50

పొగత్రాగువారికి సలహా

టిన్నులేక యుద్ధకార్యములకు కావలెను. కాబట్టి ప్లేయర్సు బ్రాండ్, ప్లేయర్సు వర్జీనియా, బిల్సు నేవీకట్ సిగరెట్లు యుద్ధమున కవసరముకాని యొక లక్కచేర్చిన లోహముతో చేసిన డబ్బీలలో డబ్బీకి 50 చొప్పున ప్యాకు చేయబడుచున్నవి.

కాని ఈ లక్కచేర్చినలోహము అతుకుటకు వీలులేదు. కాబట్టి ఈ టిన్నులు సీలుచేయు వీలులేదు.

లోపలిపొగకు ఎక్కువ రక్షణనిచ్చుటకు డబ్బీల కిపుడు ల